Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

316140

Founder : K. NAGESWARA ROW

VOL. 31. THE ANDHRA PATRIKA MADRAS, SATURDAY, 7-10-1944 No 152

గ్రీసులో మిత్రసేనలు

ఏథెన్సు నగరాన్ని శత్రువులు ఖాళీ చేస్తున్నారు

లండను, అక్టోబరు 5: అక్టోబరు 4 వ తేదీ రాత్రి గ్రీసుకోస్తామీదను గ్రీసుకోస్తా సమీపంలో నున్న కొన్ని దీవులమీదను (ఇటలీలోని లడ్రియాటిక్కు కోస్తావద్దనున్న) మిత్రసేనలు దిగెను. పెలిప్పోనీసు దీవిలోని ఉత్తరభాగంలో కూడ యీ మిత్రసేనలు దిగెను.

పెలిప్పోనీసులోని పాట్రాసు అనే ప్రాంతం మిత్రసేనలవశమైనది. ఇది జర్మనులకు ఇక్కడ మిగిలియున్న కట్టకడపటి విమానాశ్రయము. ఇచటి గారిల్లా యోధులైన గ్రీకులు మిత్రసేనలకు చాలా తోడ్పడి పనిచేస్తున్నారు. బ్రిటిషుసేనలే ఇచట ప్రప్రథమంగా దిగినవి. ఇచటి గ్రీకుప్రజలు మిత్రసేనలకు అత్యుత్సాహంగా స్వాగతమిచ్చారు.

బ్రిటిషువిమానదళం తాలూకు పటాలములు ఆకాశగోడుగులతో యీ ప్రాంతంలో క్రిందికి దిగినవి. గ్రీసుకు చెందనున్న కొన్ని దీవులలోను గ్రీసులోను దిగినవి.

కొన్ని మిత్రసేనలు నావలమీదకూడా జల్లి అచట దిగినవి. అక్కడ శత్రుసేనలతో కొంత సంఘర్షణ జరుగుతోంది.

మొట్టమొదట విమానాలమీద మిత్రసేనలు దిగి కోస్తాప్రాంతంలో కొన్నిస్థావరములను కట్టుదిట్టంచేసిన కొన్ని దినములకు ఆ కోస్తా తేలులలో నావలమీద వచ్చిన మిత్రసేనలు దిగెను. నిరాటంకంగా ఒక దేశానికి వలసపోయి ఆక్రమించినట్లుగా ఉన్నదిగాని ధండయాత్రలాగున లేదని బ్రిటిషువైనికాధికారులు అంటున్నారు. బ్రిటిషు ఆకాశయోధులు పట్టపగలే కోస్తా ప్రజేశాలలో దిగగల్గిరి. పెలిప్పానీసు దీవిలో పొలాలలో పనిచేస్తున్న రైతులు చాలా సంతోషించి స్వాగతమిచ్చారు.

అల్బేనియా యుగోస్లావియాలోను మిత్రసేనలు దిగినవి

ఇటలీలో భారతీయ పటాలములతో నున్న అస్సోసియేటెడు ప్రెస్ వార్తా విలేఖరియగు అబ్దుల్ ఖలేకు కొచేషిగాటిలు తెలియజేస్తున్నారు.

ఏథెన్సునగరంనుంచి జర్మను నిర్గమనం

అంకారా, అక్టోబరు 5:

గ్రీసుదేశానికి ముఖ్యపట్టణమైన ఏథెన్సునగరము నుండి జర్మనులు వెడలిపోవుచున్నారని నేటి రాత్రి టర్కీలోని అంకారా నగరమందలి రేడియో ప్రకటించింది.

బ్రాక్ మొదలుకొని కిఫిసావరకుగల 700 మైళ్ల కోస్తాలోని అనేక ప్రాంతాలలో మిత్రసేనలు దిగి అచటి జర్మనులతో సంఘర్షిస్తున్నాయి. జర్మను ప్రతిఘటన ఎంత తీవ్రంగా ఉన్నదో తెలియడం లేదు.

ముఖ్యంగా గ్రీసు ముఖ్యపట్టణమైన ఏథెన్సు నగరానికి 100 మైళ్లు పడమరగానున్న ఆల్బేనియాలోని టిర్నా నగరానికి 90 మైళ్లు దక్షిణంగాను శత్రుసేనలతో సంఘర్షణ జరుగుతోంది.

యుగోస్లావియా ముఖ్యనగర మైన బెల్గ్రేడుకు కొంతదూరంలోకూడా పోరాటం జరుగుతోంది. కాని యెంతదూరంలో యీ పోరాటం జరుగుచున్నదో సరిగ్గా తెలియడంలేదు.

ఆల్బేనియా కోస్తాకు చేరువలో ఉన్న కార్ఫూ అనే దీవికి యెదురుగా కొంత తీవ్రపోరాటం జరుగుతోంది. ఇచట శత్రువులు ఫిరంగులను యెక్కువ తీవ్రంగా కాల్చుచున్నారు.

ఈ బ్రాక్ దీవికి యెదురుగా ఉన్న యుగోస్లావియా కోస్తామీద బ్రిటిషు ఫిరంగులున్ను యుగోస్లావియనల ఫిరంగులున్ను అగ్నివర్షమును జర్మను ఫిరంగిదళములపై కురిపించుచున్నారు. రస్తాలమీద పోతున్న జర్మను సేనలపై ఫిరంగులను కాల్చుచున్నారు. సెర్బియా తూర్పు భాగంలోను బెల్గ్రేడునగరం చుట్టునున్న ప్రదేశాలలోను చిక్కుపడియున్న జర్మను సైనికదళములతో కలిసికొనునిమిత్తమై గ్రీసులోని జర్మను సేనలు ఉత్తరపు వైపుగా నడక సాగిస్తున్నారు. బ్రాంపాలాంకా అనే ఒక ప్రదేశం టుర్నూ సెవెరిన్‌కు పైరుతిగా ఉంది. ఇక్కడ రష్యనుసేనలు జర్మనుసేనలతో పోరాడుచున్నవి. ఈ ప్రదేశము ఒకసారి రష్యనులవశమై ఇంకోసారి జర్మనులవశమైయీ విధంగా అనేకపర్యాయములు చేతులు మారినది. చిట్టచివరకు అచటినుండే జర్మనులను రష్యనులు పూర్తిగా తరిమివేశారు.

వైస్‌ప్రెసిడెంటు వాలస్

అక్రమిత జర్మనీ గవర్నరపుతాడా?

లండన్, అక్టోబరు 5: త్వరలో వాలస్ గారు అమెరికా ఉపాధ్యక్షుని స్థానాన్నంచి విరమించడంవల్ల రూజ్వెల్టుఆయనకు కొత్త ఉద్యోగం చూద్దామని అన్వేషిస్తున్నాడని న్యూయార్కువార్త ఒకటి చెబుతోంది. జర్మనీలో అమెరికన్లు ఆక్రమించిన ప్రాంతానికి గవర్నరుగా వుంటారా అని రూజ్వెల్టు వాలస్‌ను అడిగాడనీ, ఆయనతో ఈ విషయమై సంప్రదించాడనీ గూడా ఒక కబురు వచ్చినది. అయితే వాలస్ పూరికే ఆదర్శాలగూర్చి మరుస్తూ వుంటాడనీ, చాలా దయార్ద్రహృదయుడనీ, అందువల్ల అట్లాంటి వుద్యోగానికి పనికిరాడనీ, అంతకన్న కొంచెం కఠినుడు అవసరమనీ రూజ్వెల్టు అన్వేషిస్తున్నారట.

వాలస్ ఇండియాకు ఎందుకు రాలేదు?

అమెరికా ఉపాధ్యక్షుడు వాలస్ చైనా వచ్చినప్పుడు ఇండియా చూడాలనే అనుకున్నాడట. ఫిలిప్పీనుసు అయిష్టుడని ఇండియాప్రకటించటంతోనే ఆ ప్రయాణ సంకల్పం విరమించుకున్నాడని అమెరికన్ మిత్రులు అంటున్నారు.

ముందుముందు యుద్ధం గడ్డుగ వుంటుంది

స్టిన్సన్‌గారి సమీక్ష

వాషింగటన్, అక్టోబరు 5: అమెరికా యుద్ధకార్యదర్శి హెన్రీ స్టిమ్సన్‌గారు ప్రాన్సుయుద్ధము యొక్క గతవారస్థితిని కృప్తికరముగ యున్నదని రెక్కల బాంబుల కేంద్రములన్నీ ఆక్రమింపబడినవని తెలిపిరి. ఆటివర్పు నౌకాశ్రయము ఉన్నదున్నట్లుగా పట్టుకొనగలిగితిమని తెలియజేసిరి. ఆమ్స్టర్‌డమ్, రాటెర్‌డామ్ పోరాటంలో జర్మనులు తీవ్రముగ ఎదిరించెదరని, ముందు ముందు యూరపుయుద్ధం ఇంకా గడ్డుగా ఉండునని రి. సీక్ఫ్రీడ్ శ్రేణి రక్షణకొరకు ఉపసంహరించిన సైన్యముతో వ్యూహము పన్నుచున్నారని, సరిహద్దు పొడుగునా శత్రువు రక్షణస్థావరములు చేసుకుగలిగెనని రి.

స్పెయిన్-ఫ్రాన్సు మార్గములమూత

లండను, అక్టోబరు 5: ఉత్తర స్పెయిన్ ప్రాంతానికి గెరిలా యుద్ధము ప్రాకటంవల్ల ఆండోరా వద్ద స్పెయిన్ ఫ్రాన్సులు సరిహద్దు మార్గమును స్పెయిన్ అధికారులు మూసివేసిరని టలాన్ రేడియో ప్రకటించెను.

'విడుదలకు నా కెట్టికారణం కనపడలేదు'

కాంగ్రెసు కార్యసంఘసభ్యుల విషయమై అమెరి ధోరణి

నెహ్రూ ప్రభృతుల ఆరోగ్యం తృప్తికరం వుంది

లండన్, అక్టోబరు 5: 'సహాయనిరాకరణవిధానమును ఆటంకములు కలిగించు పద్ధతిని మానవలసినదని గత ఫిబ్రవరి మాసములో రాజప్రతినిధి పండిత నెహ్రూమున్నగు వారిని కోరియుండెను కాని వారు అందులకంగీకరించియుండలేదు. కనుక పండిత నెహ్రూ మున్నగువారిని విడుదలచేయుటకు నాకెట్టి కారణమూ కనబడుటలేదు' అని కామన్స్ సభలో నేను ఎమెరీగారు ప్రకటించిరి.

లేబర్‌పార్టీ సభ్యులగు డోబీ, సోరెన్సన్‌గారల ప్రశ్నలకు సమాధానమొసంగుచు ఎమెరీగారు పై విధముగా చెప్పిరి. పండిత నెహ్రూగారి ఆరోగ్యము ఆందోళన కలిగించుచున్నదని ఎమెరీగారికి తెలియుటా యని వారడిగిరి. బాబూ రాజేంద్రప్రసాదు, మున్నగు వర్కింగ్‌కమిటీ సభ్యుల ఆరోగ్యమునకు సంబంధించిన నివేదికలను ప్రకటింపవలసిన దని గూడ వారు కోరిరి. డిటెయిను చేయబడినవారందరిని విడుదలచేయు విషయ మాలోచింప వీలునా యని ప్రశ్నించిరి.

కార్యసంఘసభ్యుల ఆరోగ్యం

ఈ ప్రశ్నలకు ఎమెరీగారు వ్రాతపూర్వకముగా ఈ క్రింది సమాధానమొసంగిరి:-ఇందు విషయమై నేను ప్రత్యేకంగా అడిగి కనుగొంటిని ఒక్క డా॥ ఘోషుగారు తప్ప యిప్పుడు అహమ్మద్‌నగరులో డిటెయిను చేయబడియున్న తక్కిన వర్కింగ్‌కమిటీ సభ్యులందరు మంచి ఆరోగ్యంలో నున్నారని నాకు తెలుపబడినది. డా॥ ఘోషుగారు మాత్రము స్వల్ప అతర్గత వ్యాధితో బాధపడుచున్నారు. ముఖ్యంగా పండిత నెహ్రూగారు దృఢంగా, చురుకుగా మామూలు పనిపాటలు నిర్వర్తించుకొనుటకు సమర్థంగా నున్నారని నాకు తెలియజేయబడినది. మరియొక చోట డిటెయిను చేయబడిన బాబూ రాజేంద్రప్రసాదుగారి విషయమై నేనడిగిన ప్రశ్నకు యింకను సమాధానం రాలేదు. రాగానే దాని సారాంశమును నేను సోరెన్సన్‌గారికి తెలియజేసెదను. సహాయనిరాకరణ విధానమును ఆటంకములు కలిగించు పద్ధతిని వదలివేయు వలసినదని గత ఫిబ్రవరి మాసములో వీరిని రాజప్రతినిధి కోరియుండెను, కాని వారందులకు అంగీకరించియుండలేదు. ఇట్టివారి డిటెన్షను ఉత్తరువులను సడలించుట కెట్టి కారణము కనబడదు

ప్రభుత్వ జోక్యానికి అవకాశంలేదు

గాంధిజిన్నా సంభాషణలపై అమెరి ప్రకటన

లండను, అక్టోబరు 5: ఒక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు నేను కామన్సు సభలో ఇండియా మంత్రి ఎమెరీగారిట్లు చెప్పిరి: గాంధి-జిన్నా సంభాషణలు పాకిస్థాను సమస్యపై భగ్నమయ్యెననియు, ఐనప్పటికి తమ ప్రయత్నముల కిది ఆఖరు ముగింపు కాదను ఆశను ఉభయులు ప్రకటించిరనియు ప్రచురింపబడిన వార్తలవల్ల నాకు తెలియుచున్నది. ముందు పరిణామము లెట్లుండునో చూడవలసి యున్నది. ఐనను, ప్రభుత్వమువారు జోక్యము కలిగించుకొనుటవ ప్రయోజనకరమను అవకాశమున్నట్లు కనబడదు.

"భారతరాజ్యాంగ విధానము విషయమై ఒడంబడిక కుదుర్చుటకును ఉద్దేశ్యముతో భారతదేశమునందలి వివిధపక్షముల ప్రతినిధులను నాయకులను సమాలోచనలు, ఒక సభ జరుపునట్లు చేయుటకు ఇండియా ప్రభుత్వమువారిప్పుడు ముందంజ వేయవలెనని ఎమెరీగారు ఇండియా ప్రభుత్వమువారికి తెలియజేసెదరా? అని హార్వే (స్వతంత్ర) గారు వేసిన ప్రశ్నకు సమాధానమొసంగుచు ఎమెరీగారు పైవిధముగా చెప్పిరి.

జెనరల్ బోర్ పభృతులు

ఖైదీలైరని జర్మనుప్రకటన

లండను, అక్టోబరు 5: వార్సా పోలిషు సైన్యాధిపతి జనరల్ బోర్ గారు, ఆతని కార్యాలయోద్యోగులు, మరితగ్రస్థాని కాధికారులు జర్మనుఖైదీలుగా చేయబడిరని జర్మను వార్తాసంఘము ప్రకటించినది. పోలిషు అధ్యక్షుడు యీ వార్తను ధ్రువపరచెను.

చర్చిల్ ప్రశంస

వార్సాప్రజల శౌర్యపరాక్రమములను కొనియాడుచు, అన్ని రంగములలోనూ మిత్రసైన్యము విజయము నొందుచుండగా వార్సాపీటమి, పోలిషుప్రజలకు ఆశలిపాతంగా ఉండునని చర్చిలు గారు పార్లమెంటులో తెలిపిరి. అయిప్పటికి పోలిషుప్రజలకష్టములు తొలగిపోయే సమయ మాసన్నమైనదని వార్సాఘట్టను విజయానంతరను కూడ మరవజాలమనిరి.

బొలోగ్నాకు 14 మైళ్లలో అమెరికను సేన

ఇటలీ, అక్టోబరు 5: ఇటలీ మధ్యభాగంలో అమెరికను సేనలు చాలా ప్రాంతాలలో బొలోగ్నాకు 14 మైళ్లలో లాయానోవద్ద విడసియున్నవి. ఫ్యుమిసినోనది ఇద్దరిని అమరునేనా, అద్దరిని శత్రువులు బలంగా కాలూనకుండ కూర్చున్నారు.

ఏడ్రియాటికరంగంలో ఊబులవల్ల జర్మనులు వంతెనపడగొట్టడంవల్ల, వరదలవల్ల యుద్ధం మందంగా నడుస్తోంది.

భారతసమస్యలు - బ్రిటిష్ రాజకీయపార్టీల వైఖరి

ట్రేడు యూనియను కాంగ్రెసులో తీర్మానాలు

లండన్, అక్టోబరు 5: ట్రేడ్స్ యూనియన్ కాంగ్రెసు అక్టోబరు 16 వ తేదీన బ్లాక్‌పూల్‌లో జరుగుతుంది. భారతదేశంలోని కార్మిక సమస్యల నవగాహన చేసుకోవటానికి బ్రిటనునుంచి ఒక రాయబారం పంపాలనే తీర్మానం చర్చకు వస్తుంది. రాజకీయ ఖైదీలను వదలిపెట్టాలనీ, పునరాయబారాలు సాగించి, జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పాలనీ పాగాకు పనివారల సంఘం వాయిదా నోటీసిచ్చారు. దేశనాయకులను వదలి వెంటనే జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించడానికి రాయబారాలు ప్రారంభించాలనీ, అట్లా చేసినట్లయితే జపాను సామ్రాజ్యకాంక్ష నెదర్చటానికి భారతీయుల సహాయం అవిరళంగా లభించటమే గాక, బ్రిటను భారతదేశాల శాశ్వత స్నేహానికి పునాది వేసినట్లవుతుందని మంటలార్పు దళం వారొక నోటీసు పంపారు. భారత సమస్యల పరిశీలించి భారతకార్మికులతో స్నేహసంబంధాలేర్పరచుకోవటానికి ఒక రాయబారవర్గాన్ని పంపాలని ఇంజనీరింగ్ యూనియన్‌వారు ఒక సవరణ చేర్చారు. రాజకీయ పారిశ్రామిక పరిష్కారాలేవన్నా చెయ్యవలసుంటే కార్మికప్రతినిధులను ప్రభుత్వంవారు సంప్రదించాలని ఇంజనీరింగ్ యూనియన్ వారొక తీర్మానానికి నోటీసు ఇచ్చారు.

బ్రిటను ఋణం ఎల్లా తీరుస్తుంది?

లండన్, అక్టోబరు 5: యుద్ధం ముగియటంతోనే ఇండియా పక్కా ధనదేశంగా పరిణమిస్తుంది అందువల్ల అప్పుడు ఇండియాతో ఎనుమతులు, దిగుమతులు మున్నగు వాణిజ్య వ్యవహారవిధానం ఎల్లాగుండాలో కన్సర్వేటివ్ పార్టీకి చెందిన కొందరుసభ్యులు వచ్చే సమావేశంలో గట్టిగా కదలేస్తారని రాయిటర్స్ రాజకీయ విలేఖరి తెలుసుకున్నాడు. ఇప్పుడు బ్రిటను భద్రతా విధానాలనే చర్చించి వచ్చేసమావేశంలో వాటికి డబ్బు ఎల్లా లేవటం అనే విషయాన్ని తేల్చుకుంటారు. ఇప్పుడు ఇండియా కోట్లకొద్దీ ఋణం ఇచ్చినదేశమవటంవల్ల బ్రిటను ఋణం ఎల్లా తీర్చుకుంటుంది అనే సమస్య వస్తోంది. ఇండియాకు కావలసిన సరుకులూ సప్లయి చెయ్యటం ద్వారానాగాని, భారతదేశంలో లేని పరిశ్రమల నెలకొల్పటానికి తోడ్పడే యితరమార్గాలవల్లనానిఋణం తీర్చుకోవచ్చు

లిబరలు పార్టీ

వచ్చే యెన్నికలలో ఇండియా ఎడముగల్ పార్టీ వైఖరి యెల్లా వుంటుందో ఇదమిద్ధమని నిర్ణయించుకోక పోయినా, క్రిప్సు ప్రతిపాదనకు మద్దత్తు యివ్వదలచుకున్నారని తెలుస్తోంది. తమ పార్టీ మనుష్యులు సంకీర్ణ యుద్ధ మంత్రివర్గంలో పనిచేస్తూన్నా, లిబరల్ పార్టీవారు స్వతంత్రమైన తమ ప్రణాళికతో యెన్నికలకు దిగుతారు. ఈదెబ్బలో తమకు హెచ్చు స్థానాలు సంపాదించగలమనే ధీమా తోకూడా వీరు వున్నారు.

రష్యా-పర్షియా వర్తక సంప్రతింపులు

టెహరాన్, అక్టోబరు 5: రష్యా పర్షియా వర్తక సంబంధములనుగురించి, నూనెగనుల సుత్తమనుగురించికూడా, సంప్రతింపులను జరుపుటకు సోవియటు రాయబార వర్గమొకటి పర్షియా వెళ్లినదని గతేమాసంలో ప్రకటించబడినది. మరి రెండు పెద్ద రాజ్యాల నూనెకంపెనీ ప్రతినిధులుకూడా కొన్నివేలలుగా టెహరాన్‌లో ఉండి, పరిషియా ప్రభుత్వముతో రాయబారములు జరుపుచున్నారని తెలియవచ్చినది. ఈ విషయమై విదేశమంత్రి కార్యాలయంలో చాలానేపు సంభాషణలు జరిగెను. త్వరలో పరిషియను ప్రభుత్వము దానికి సంబంధించిన చట్టము తయారుచేసి వారి పార్లమెంటును సంప్రతించెదరని ఇక్కడి పత్రికలు వ్రాయుచున్నవి.

విముక్తదేశాలలో వర్తకానికి అవకాశాలు

సమగ్రవివరాలు తెలుపవలెనని రాయబారులకు అమెరికాప్రభుత్వం తాఖీదు

వాషింగటన్, అక్టోబరు 4: జర్మను ఆక్రమణనుండి విముక్తిగొందిన ప్రదేశములలోని ఆర్థిక పరిస్థితిని, అక్కడున్న వర్తకావకాశముల గురించి అమెరికను వర్తకులకు తెలియజేయ అమెరికా ప్రభుత్వము నిర్ణయించినదని నేటి గాత్రి స్టేటుడిపార్టుమెంటు ప్రకటించినది. విముక్తిచెందిన ప్రదేశములలో కావలసిన సరకుల సప్లయి, ఆర్థిక పరిస్థితిని గురించి వివరములను తెలుపమని అమెరికా రాయబారులకు స్టేటు డిపార్టుమెంటు తాఖీదు పంపినట్లు తెలుపబడినది. అమెరికను విదేశాంగ విభాగమునకు ఉపయోగకరముగా ఉండునట్టి, అక్కడ ఆర్థిక సాంఘిక పరిస్థితుల సమాచారమును తెలుపుమా రాయబారులు నివేదికను పంపెనను. అమెరికను పెట్టుబడులు, వర్తకము సాగించుటకు అవసరమైన సమాచారములన్నీ కావలెనని ప్రభుత్వము కోరుచున్నది. ఈ ప్రదేశములలోని వ్యాపార పరిస్థితినిగూర్చి తమ అభిప్రాయమేమిటో తెలియజేయవలసినదని అమెరికను వర్తకులు కోరుచున్నారని వారి విదేశ సర్వీసు ఉద్యోగులకు ప్రభుత్వము చెప్పినది. పూర్వము అమెరికనలకు చెందిన వ్యాపారసంస్థలను, అక్షప్రభుత్వములు ఏవిధముగా మార్చినదికూడ పరిశీలించవలసినదని కూడ చెప్పిరి.

ఐసన్‌హోవరు ప్రకటన

లండను, అక్టోబరు 5: సైనిక పరిస్థితులవల్ల వచ్చిన అవకాశములను పురస్కరించుకొని, అమెరికను బ్రిటిషు ఉద్యోగులెవరైనా స్వంత వ్యాపారము చేసిరా అని దర్యాప్తు చేయగా అలాంటిదేమీ బుజువు కాలేదని జనరల్ ఐసన్‌హోవరు, తెలియజేసెనని విదేశాంగమంత్రి ఆంథోనీఈడెన్ గారు ఈరోజు పార్లమెంటులో తెలియజేసిరి. తమ ఉద్యోగవిధులనుతప్ప మరి ఏ ఇతర వ్యాపారములలోను ప్రవేశించకూడదని అందరు ఉద్యోగులకు హెచ్చరిక చేయబడినదనియూ, ఈ ఆజ్ఞను తప్పినవారు శిక్షింపబడుదురనీ, ఈడెనుగారు తెలిపిరి.

రాయిటర్.

ఖరీదైన పట్టుచీరలకు ప్రసిద్ధి

వ్యాకరి
మధురరోడు
తిరుచినాపల్లి

కార్యాలయము
129 పెద్దబజారు
తిరుచినాపల్లి

చంద్రా క్వాలిటీ వజ్రములు

ఆభరణములకు ప్రసిద్ధి చెందినవి

అన్నివూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును.

నమ్మకమైన సీల్‌లాట్లు

మాతా శ్రీరాములు శెట్టి
M.S. కృష్ణమూర్తి శెట్టి
ప్రొప్రయిటర్లు
N. ఆదినారాయణశెట్టి
N. రంగరాజులు నాయుడు

సేవగ్రామ సమావేశాలు

ప్రజాసేవకులను తయారుచేయ గాంధిజీ ఆలోచనలు

'మా ప్రయత్నం ముగియలేదు'ని రాజాజి ప్రకటన

(మా ప్రత్యేక విలేఖరి)

వర్ధా, అక్టోబరు 5: 'నేనుగాని, గాంధిగారుగాని హిందూ ముస్లిం సామరస్యానికి ఇంతటితో మా ప్రయత్నాల ఆసాంతం వచ్చిందని అనుకోవటంలేదు' అని శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఈ సాయంత్రం గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసుకు ప్రయాణమై వెళ్లేముందు నాతోఅన్నారు.

నవంబరు మొదటివారంలో ఆయన మళ్లీ ఇక్కడికి వస్తారు. ఏమన్నా కబురు పెడితే అంతకుముందుగానే రావచ్చుగూడా. కస్తూరీబాయి స్మారకనిధి ధర్మకర్తల సమావేశం నవంబరు మొదటివారంలో జరుగుతుంది. రాజాజీ ఆధర్మకర్తల్లో ఒకరై యున్నందువల్ల తప్పక వస్తారు.

బొంబాయినుంచి తిరిగి వచ్చాక ఇక్కడ జరిగిన గాంధీ జన్మదినోత్సవాల్లో రాజగోపాలాచారిగారు పాల్గొన్నారు. కస్తూరీబా నిధి ధర్మాదాయ పత్రం ముసాయిదా వ్రాయటంలో ఆయన తోడ్పడ్డాడు.

గాంధీ - రాజాజీ సంప్రదింపులు

ఇక్కడవున్న కాలంలో గాంధీగారితో రాజగోపాలాచారిగారు ప్రస్తుత పరిస్థితులనుగూర్చి బొంబాయి సంభాషణలగూర్చి దీర్ఘకాలం సంప్రదించారు.

బొంబాయిలో గాంధిగారు ఒకసారి మాటలాడుతూ రాజగోపాలాచారిగారి చిత్తశుద్ధి ప్రశంసిస్తూ చాలా ఎక్కువగా కొనియాడివున్నమాట మనం స్మరణకు తెచ్చుకోవాలి. తాత్కాలికంగా ఏర్పడిన విభేదాలవల్ల పరస్పర గౌరవాభిమానం భగ్నంగాని, వైమనస్యంగాని కలగలేదన్నారు.

బొంబాయిసంభాషణలకు అనుబంధంగానే గాంధీ - రాజాజీల సేవాగ్రామంలో చాలసేపు మాట్లాడటం తట్టస్థించింది. రాజాజీ సూచనలను ప్రాతిపదికగా స్వీకరించడం వల్లనే గాంధీ - జిన్నా సంభాషణలు సంభవమైనయి కాని జిన్నాగారు తన పెడసరతనంవల్ల ముస్లింలకు యీ సంభాషణల మూలంగా మేలు చెయ్యలేకపోయినాడు.

సేవాగ్రామ ఆశ్రమ పునర్నిర్మాణం

సేవాగ్రామ ఆశ్రమ వ్యవహారములను తిరిగి సక్రమమైన పద్ధతులలోనికి తీసుకురావటానికి గాంధీజీ కొంతకాలం దీక్షగా పనిచేస్తూవుంటారు. ఇటీవల చర్ఖాసంఘంవారుచేసిన నిర్ణయములనుబట్టి నూత్న ప్రణాళిక తయారుచెయ్యవలసి వున్నది. మొదటి ఏడేండ్ల పరిశీలన ముగింపుకు వస్తూవుండ్డం వల్ల ప్రాథమిక విద్యావిధానాన్ని హిందూస్థాన్ తాలిమి సంఘంవారు పునర్విమర్శ చేసుకోవలసివుంది. గ్రామోదయ సంఘం తాలిమి సంఘం, చర్ఖాసంఘాల సంయుక్త సమావేశం లేపు జరుగుతుంది. అప్పుడు ఈ 3 సంఘాలు ఒకదాని కొకటి తోడుగ పనిచేసే విషయం ఆలోచిస్తారు. వీటి ప్రయోజనం కొంతవరకూ ఒకదాని కొకటి సన్నిహితమైనందువల్ల కస్తూరీబా స్మారకనిధికంది వీరికి కొంతనిధి ఇస్తారు. గాంధీజీ కోరిన విధంగా పక్కా ప్రజాసేవకులను తయారుచెయ్యటం వీరి అందరికీ ఇప్పుడు సమస్య అన్నమాట.

కింకర్తవ్యం?

భారత రాజకీయాల్లో కించిత్తు శ్రద్ధవున్నవారెవరైనా సరే ఇకముందు కర్తవ్యం ఏమి అని అడిగి తీరుతారు. లండనులో అప్పుడే అసత్య ప్రచారం అందుకుంది. అసత్యదేవత ఆక్కడ తాండవిస్తోంది. జిన్నాగారు అవివేకి అయితే తప్ప-ఈ దూషణలు-ఆయన్ను గూడా సంతోషపెట్టజాలవు. చేతులో కలంవున్నదికదా అని నానా తప్పుడువ్రాతలూ వ్రాసే వాణ్ణి అడ్డేవాడెవడు? పరనిందే వ్యాపారంగా బ్రతికేవాళ్లు ఏంవ్రాసుకుంటే మనకేం పోయిందీ? మనం సరకు చెయ్యరాదు. అని గాంధీజీ మిత్రులకు సమాధానం చెప్తాడు. బొంబాయి సంభాషణలవల్ల యేర్పడిన పరిణామాన్ని ప్రశాంతంగా మహాత్ముడు పర్యాలోచనము చెయ్యగలడు. ఇవాళ సాయంత్రం పత్రికా ప్రతినిధుల సమావేశంలో జిన్నాగారేం చెప్పాడో యింకా బొంబాయిపత్రికలు రాలేదు.

డన్కిర్కునుంచి ప్రజల నిర్గమనం

మరొక 4 గంటల వ్యవధియిచ్చారు

లండను, అక్టోబరు 5: రేపు శుక్రవారం ఉదయం 10 గంటలవరకు డన్కిర్కు నగరంలోని పౌరులు ఆ నగరమును విడిచిపోవుటకై అచటి జర్మను అధికారులు మరొక 4 గంటల వ్యవధి యిచ్చారు.

నగరంనుంచి వెలుపలకు పోయెడి రస్తాలమీదనున్న కొన్నివంతెనలను పేలగొట్టుటకై ఆయంతెనలద్దమ దుగనులను జర్మనులు మాటుపెట్టియున్నారు. పౌరులు ఆ మార్గములవెంటవెడలిపోవాలిగనుక, ఆమందుగనులను తొలగించాలి. జనులు వెడలిపోయినవెంటనే తిరిగి అక్కడ మందుగనులను మాటుపెట్టాలి. అందుకొరకై 4 గంటల ఎక్కువ వ్యవధి యివ్వబడెను. ఇంతవరకు 111 వేలమంది పౌరులు నగరం విడిచి పోయినారు. ఇంకా 4 వేలమంది పోవలసియున్నారు.

ఫ్రాన్సులో ఎన్నికలు

పారిసు, అక్టోబరు 5: పరాసు మంత్రివర్గము నిన్న సమావేశమై పరిపాలనా శాఖాసంఘాల (డిపార్టుమెంటల్ కౌన్సిల్సు) పురపాలక సంఘాల ఎన్నికలు 1945 సం॥ ఫిబ్రవరి 1 తేదీ అనంతరం జరగకుండకావలెనని తీర్మానించినట్లు నేడు పారిస్ రేడియో ప్రకటించింది. ఈ యెన్నికలలో స్త్రీలకు పురుషులకువలెనె సర్వహక్కులు వుండునని కూడా ప్రకటింపబడినది.

లావలు పెటేనుతో జర్మనీలో వున్నారు

లండను, అక్టోబరు 5: లావలు సతీసమేతుడై పెటేనుతో కలిసి దక్షిణ జర్మనీలో ఒక అజ్ఞాతప్రదేశంలోనే ఒకే గృహంలో వుంటున్నట్లు జర్మను విదేశవార్తాసంఘము నేడు ప్రకటించింది. చాలామంది విచీ ప్రభుత్వమంత్రులు పరాసు రాజ్యంనుంచి పలాయనమై అజ్ఞాతంలో వుంటున్నట్లుకూడా ప్రకటించింది.

న్యాయవిచారణ సంఘం

మార్షల్ పెటేయిన్‌ను విచీ మంత్రివర్గపు ఏబదిసభ్యుల విచారణకై, ప్రథమశ్రేణికి చెందిన ఆర్గురు పరాసు సేనానులు ఒక న్యాయవిచారణసంఘంగా కూడి, పారిస్ సైనికగవర్నరైన సేనాని కోయింగ్ నిరూపించిన ఉత్తర్వుల ననుసరించి విచారించెదరని పారిస్ రేడియో ప్రకటించింది.

గాంధి అభినందన గ్రంథం

వర్ధా, అక్టోబరు 2: గాంధి అభినందన గ్రంథం, రూ 10,000 మహాదేవ దేశాయి స్మారకనిధియం గాంధిగారికి ఆ గ్రంథ సంపాదకుడు పండిత సోహనలాలు ద్వివేదిగారు సమర్పించిరి.

మహాత్మునిగూర్చి అనేకమంది కవులు వ్రాసిన పద్యాలు హిందీలో అర్థాలతో ప్రకటింపబడినవని చెప్పిరి. (ఒ. వి)

న్యూఢిల్లీ, అక్టోబరు 4: దేశీయ తంతుల మూలములు (ఫిలమెంట్సు) బుక్ చేసిన మాసములగాయితు రెండుమాసముల వరకే నిలవ వుంచబడునని ఆతంతులకు సంబంధించిన ఫిర్యాదులుగాని, గుసుమువాపసుకొనుట్లెయిములుగాని, సదరు తేదీలగాయితు ఒక మాసం రోజులలో అందుకొనగావుండిన అధికారికి తెలియప్పించనేతప్ప, అమలు జరుపబడవని కేంద్రప్రభుత్వము తీర్మానించినట్లు ఒక వార్త ప్రకటింపబడినది.

ఈ సంవత్సరం క్షామభయం లేదు

భారత ఆహారపరిస్థితులగూర్చి ఇండియామంత్రి ప్రకటన

లండన్, అక్టోబరు 5: కామన్సుసభలో ఒక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు భారతదేశ ఆహార పరిస్థితులనుగూర్చి ఎమెరీగారు ఈ క్రింది విషయములు తెలియజేసిరి. "భారతదేశములో ప్రధాన వరి పంటకు పూర్వమువచ్చు శరద్భృతుమాసములు అత్యధికమగు ఆదుర్దా కలిగించునవై యున్నవి. ముందు పండగల పంట విషయమై అంచనాలు వేయుట చాల ప్రమాదముతో కూడుకొని యున్నది. ఐనప్పటికి రాబోవు కొలదివారములలో తలవని తలంపుగా యేదో మహావిపత్తు సంభవింపని పక్షమునను, ఇదివరకు పంపుచుండిన విధంగా మనము భారతదేశమునకు నౌకలలో ధాన్యము పంపుచుండ గలిగినను (ఇట్లు పంపగలమనియే నేను ఆశించుచున్నాను) ఈ సంవత్సరము యిబ్బంది లేకుండ గడిచిపోవునని తలచుచున్నాను. ఈ తేదీ వరకు వానలు అచ్చటచ్చట మాత్రము కురిసినవి. కాని మొత్తం మీద తక్కువగా లేవు. ముందు సంవత్సరం పంటలు శీతకాల వరిపంటపై హెచ్చుగా నాధారపడియుండును. కనుక అందు విషయమై ఆందనా వేయ సాహసింపను. 18 మాసముల క్రిందట కేంద్ర ఆహారశాఖ స్థాపింపబడినాటినుండియు కేంద్ర ప్రభుత్వము వారి యేర్పాటులు, రాష్ట్రీయప్రభుత్వములవారి యేర్పాటులు చాల అభివృద్ధి జెందినవి. వానవల్ల ప్రయోజనకరములగు ఫలితములు కనిపించుచున్నవి. ముఖ్యంగా దేవనింస క్రమేపి దేశమంతట వ్యాపించుచున్నది. గోధుమలు, బార్లీ, కాయధాన్యములు, జొన్నలకు గరిష్ఠ టోకుధరలు నిర్ణయింపబడినవి. ఇందువల్ల మంచి ఫలితములు కలుగుచున్నవి. భారతదేశమంతట బియ్యమునకు శాసన పూర్వకంగా గరిష్ఠధర నిర్ణయింప వీలుకాలేదు. బెంగాలులో ఒక్కొక్క ప్రాంతములో ధరలు ఒక్కొక్క విధమున నున్నవి. బెంగాలులో వర్షము విస్తారముగా పండు ప్రాంతములయందలి

ప్రకటన

నాగపూర్ యూనివర్సిటీ.

కమిషన్ పద్ధతిలో మాంగనీస్ గనులను పరిశీలించుటకు కవులు.

నాగపూర్ జిల్లా రాంటేక్ తహసీల్‌లోనున్న ఛందన్‌బోడి (37.50 ఎకరములు) సరుల్‌డోలో (48.60 ఎకరములు) గ్రూపుల మాంగనీస్ గనులనుండి కమీషన్ పద్ధతిమీద ముడిమాంగనీస్ తీయుటకు కవులు నాగపూర్ యూనివర్సిటీవారు ఆహ్వానములను కోరుచున్నారు. షరతులు (1) కవులు కాలపరిమితి: అగ్రిమెంటు తేదీమొదలు 5 సంవత్సరములు; (2) ప్రతి సంవత్సరము కవులువారులు యివ్వవలసిన కమీషనుకు కనిష్ఠ పరిమాణము: 4,000 టన్నులు; (3) పై భాగం అద్దె, డెడ్ రెంటు (Dead Rent) (రెండిటికిని కలిపి రు 457-12-0) గవర్నమెంటుకు యివ్వవలసిన రాయల్టీ కవులు చారులే చెల్లించవలెను.

తీసిన ముడిమాంగనీస్ యొక్క ఒక్కొక టన్నుకు కమీషన్ రేటు తెలియపరచుచు, ఆసక్తులన్నియు సీలువేసిన కవరులో నాగపూర్, ధరంపేటు, లక్ష్మీనారాయణ్ బిక్వెస్టు అడ్మినిస్ట్రేషన్ కమిటీ చైర్మన్, ఆర్. బి. డాక్టర్ డి. వి. బాల్ అడ్రెసుకు పంపవలెను. కవర్లపైన "గనులకు టెండర్లు" అని వ్రాయవలెను. సదరు టెండర్లు 1944 నవంబరు 5-వ తేదీలోగా అందునట్లు పంపవలెను. తక్కువ ఆసక్తులను గాని మరియే యితర ఆసక్తులను గాని అంగీకరింపవలసిన బాధ్యత నాగపూర్ యూనివర్సిటీవారికి లేదు. గనులను గురించిన మిగతా వివరములు నాగపూర్, అనుసూయతిరోడు, లక్ష్మీనారాయణ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, లక్ష్మీనారాయణ్ బిక్వెస్టు అడ్మినిస్ట్రేషన్ కమిటీ కార్యదర్శిగారి నుండి తెలిసికొనవచ్చును.

నోటీసు

మద్రాసు హైకోర్టు
సి. ఎస్. 210 ఆఫ్ 1942
అప్లికేషన్ నెం 213 ఆఫ్ 1944.
అప్లికెంటు:—శ్రీ రాజా వెంకటనరసింహ అప్పారావు బహదూర్ వారు.
ఎదిరి
రెస్పాండెంట్లు:—1. శ్రీ రాజా వెంకట్రామయ్య అప్పారావు బహదూర్ వారు, 2. రాజా వెంకటముకుళ గోపాల అప్పారావు బహదూర్ వారు, 3 శోభనాచల పిక్చర్సు లిమిటెడ్.

ఇందుమూలమున తెలియజేయునదేమనగా అప్పిచ్చిన శ్రీ రాజా వెంకట రామయ్య అప్పారావు బహదూర్, మీర్జాపురం జమీందారుగారికి ఇపుడు శోభనాచల పిక్చర్సు లిమిటెడ్ అని పిలువబడు, జయ ఫిలిమ్సు లిమిటెడ్‌వారు 1941 జనవరి 31-వ తేదీన ఒక ముద్దాయి వ్రాసి యిచ్చియున్నారు. సదరు ముద్దాయి ప్రకారము, సదరు శోభనాచల పిక్చర్సు లిమిటెడ్ వారి ప్రస్తుతము మరియు ముందు చరిమిలా ఎట్టివంటి లేదా యెచ్చటి ప్రాపంచిక స్థిరమైనదు, యావదాస్తిమీదను, అ సెట్ల మీదను, యితరపరు అడగని మూలధనము మీదను, సదరు జమీందారుగారికి, ఫ్లోటింగు చార్జి హక్కు కలుగజేసుబడి యున్నదనీ సదరు హక్కులు కొనుటకుగాను సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. కంపెనీ ఆస్తులలో తదితరములతోపాటు దిగువ అయిటములుకూడ చేరియున్నవి.

1. స్టూడియో బిల్డింగు షెడ్డులు,
2. స్టుడియో పరికరములు (చరములు)
3. యెలక్ట్రిక్ ప్లాంటు, డైనమో కన్వర్టరు
4. లేబరేటరీ సామాను, దాని మెషినరీ. ప్రింటింగు, యెడిటింగు, డెవలపింగు ప్లాంటులు, పనిముట్లతో సహా, 5 కెమెరాలు, సౌండ్ ట్రక్కు, రికార్డింగు పరికరములతో సహా 6 స్టుడియో లైట్లు, లైటింగ్ ఫిట్టింగులు, 7. సంగీత పరికరములు, 8 కెట్టింగు సామాను, తదితర రోలింగు స్టాకులు, 9 ఫ్రేమింగు, ఫేడ్ - అవ్ సామాను మొదలైన బట్టలు, 10 స్టూడియో సామాన్, కాగితములు 11. స్టూకి సంబంధించిన పూర్తి ఫర్నీచరు, 12 ఇపుడు షూటింగులో నున్నట్టియు, ప్రొడక్షనులలో నున్నట్టియు చిత్రములు అనగా, భోలా శంకర్, మహానంద, జీవకాంతి, విమోచనం, కృష్ణ జన్మస్థాన, దక్షయజ్ఞ, ప్రహ్లాద, శంపాల, నారద, శ్రీకృష్ణ, మరియు, కంపెనీవారిచే గాని, యితరుల భాగస్వామ్యముతో గాని యితరులకు తయారుకాబడు తదితర చిత్రములన్నియును.

బుణదాతవల్ల అడ్వాన్సుచేయబడిన మొత్తము నూటికి చొ॥కు రు. 9/- వడ్డీ వంతున రు. 3,34,853/-లు. ఈ తేదీవరకు యీ ముద్దాయికలగ్రిందట అన్నిబాకీలు సరిచేసిన తరువాత రుణదాతకు యివ్వతేలిన మొత్తము రు 4,18,289-3-10.

టెండర్లు, సీలువేసిన కవర్లలో, 9-10-44 లోగా మద్రాసు, మైలాపూరు, పోస్టుబాక్సు నెం. 1 లో సదరు అడ్వకేటు రిసీవరు వారి కివ్వగలరు.

మిగతా వివరములు, మైలాపూరు, 27-5 లో చర్చిరోడునందున్న జాయింటు రిసీవర్ల ఆఫీసునుండి తెలిసికొనవచ్చును

సి. రంగస్వామి అయ్యంగార్,
పి. ఎస్. రాఘవరామశాస్త్రి,
జాయింటు రిసీవర్లు.

గంటల పంచాంగం

తారణ సం॥ ఆశ్వయుజ బ॥ షష్ఠి 1944 సం॥ అక్టోబరు 7 శనివారం
శ॥ షష్ఠి రా 11-27 కు ఉ 7-17 వర్జ్యం ప 2 50 మొ 2 25 కు.
బ॥ సప్తమి అక్టోబరు 8 ఆదివారం
ఆ॥ స రా 11-35 మృ ఉ 6 43 వర్జ్యం ప 3-41 మొ 5-18 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆశ్వయుజ బ॥ షష్ఠి
శనివారము

వక్రబుద్ధి

అహమ్మద్‌నగర జైలులోనుంచి పండిత జవహర్ లాల్ నెహ్రూ తమ కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధికి వ్రాసిన లేఖ ద్వారా, నెహ్రూగారి రిటీవల ఇన్‌ఫ్లుయంజా జ్వరంతో బాధపడినట్లు తెలిసిందని నేడొక అసోసియేటెడ్ ప్రెస్ వార్త చెబుతూవుంది. ఈ విషయమై నిన్న కామన్సు సభలో కార్మికసభ్యులైన ధోబి, హోరనుసేన్‌గార్లడిగిన ప్రశ్నలకు ఇండియా కార్యదర్శి ఎమెరీగారు సమాధానం చెబుతూ, డాక్టరు ఘోషుగారు రొక్కరు తప్ప, అహమద్‌నగర్ జైలులో వున్న కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులు యావన్మందీ సుఖంగా వున్నారనీ, అందులో ముఖ్యంగా నెహ్రూ పండితుడు 'దృఢంగానూ, సమర్థంగానూ, హుషారుగానూ' వున్నట్లు తెలియవచ్చిందనీ అన్నారు. శ్రీమతి విజయలక్ష్మిపండిటుగారికి వ్రాసిన ఉత్తరంలో బొంబాయి ప్రభుత్వంవారు, నెహ్రూ పండితుడీ మధ్య సాధారణమైన స్వాస్థ్యం చేత బాధపడినట్లు తెలియజేశారు. బొంబాయి ప్రభుత్వంవారు సూచించినట్టు స్వాస్థ్యంవల్లగాని, ఇందిరా గాంధికి వ్రాసిన ఉత్తర ప్రకారం ఇన్‌ఫ్లుయంజా జ్వరంచేతగాని నెహ్రూ పండితుడు బాధపడిన విషయం, ఎమెరీగారు సందర్భానుసారంగా నైనా బయల్పరచలేదు. బహుశా కొంతకాలం అనారోగ్యంతో బాధపడటంచేతనే, నెహ్రూగారికి కొత్తగా దారుణ్య మేర్పడి, అప్రమత్తులుగానూ, హుషారుగానూ వుండటం సంభవించిందేమో! ఏమైనా, ప్రస్తుతం మాత్రం నెహ్రూ పండితుడు ఆరోగ్యంగా వున్నాడని సర్వసమర్థులూ, సర్వజ్ఞా అప్రమత్తులూ అయిన ఇండియా కార్యదర్శిగారి ద్వారా తెలిసినందుకు భారతీయులు తృప్తి చెందగలరు.

నిర్బంధంలో వుంచబడిన నాయకులబంధరను విడుదలచేసే విషయం ఆలోచించుతారా అన్న ప్రశ్నకు ఎమెరీగారు తమ సాంప్రదాయానికి భిన్నంలేకుండా ప్రత్యుత్తరించారు. 'సహాయనిరాకరణ, ప్రతిస్తంభనా విధానాలను వదలిపెట్టవలసిందని గత ఫిబ్రవరినెలలో రాజప్రతినిధి చేసిన సూచనను నెహ్రూగారుగాని, తదితరులుగాని పాటించని కారణంచేత, వారిని విడుదలచేయవలసిన హేతువు తమకు కనిపించటంలేదని ఎమెరీగారన్నారు. బాధ్యతావిరహితమగు అధికారవర్గానికి సహజమైన ధోరణిలో పైసమాధానం చెప్పి పృచ్ఛకుల నిరుత్తరుల చేసినా మనిషి ఎమెరీగారు తమలో తాము మురియవచ్చు. కాని, ప్రజాశయ ప్రతికూలమగు ఇట్టి చిత్తవృత్తిని ప్రదర్శించటం చేత బ్రిటిషు భారతప్రజలమధ్య వైమనస్యాన్ని మరింత వృద్ధిజేస్తున్నామని భారతమంత్రి ప్రభృతులు గుర్తించలేకపోవటం విచారకరం. 1942 ఆగస్టు అల్లరులకు కాంగ్రెసువారే నేరస్థులుగా బాధ్యులనగానో గాంధిమహాత్ముడు విపులంగాను, సహేతుకంగాను ఇదివరకే తన లేఖల ద్వారా స్పష్టం చేసివున్నాడు. కాంగ్రెసు కంతటికీ ప్రధాననాయకుడైన గాంధి మహాత్ముని విడుదల చేయటంవల్ల దేశంలో మరింత శాంతి నెలకొల్పబడిందే గాని, దానికి భంగమేర్పడలేదు. మీరు మిక్కిలి, దేశపరిస్థితులలో మార్పు కలిగినందున, శాసనోల్లంఘన కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేయవలసిందని గాంధిజీ అభయ మిచ్చినారు. అయినప్పటికీ, కాంగ్రెసు నాయకులు తమ ప్రవర్తనకు పశ్చాత్తాపం ప్రకటించవలెనని బ్రిటిషు రాజ్యాంగవేత్తలు పట్టుపట్టడం వారి నంకుచిత వక్రబుద్ధినీ, వాస్తవిక పరిజ్ఞానశూన్యతను మాత్రమే ప్రకటిస్తున్నది. 'బ్రిటిషువారు అకాలంగా తమ ధర్మకర్తృత్వం విరమించుకొని ఇండియా నుండి తొలగివచ్చినట్టయితే, ఇండియాలో రక్తపాతంతో విప్లవం బయలుదేరుతుందనీ, అందువల్ల ప్రపంచ శాంతికి భంగమేర్పడక తప్పదనీ మాజీ రాజప్రతినిధి లిన్‌లిత్‌గో ప్రభువు మొన్ననే వాకొన్నాడు. క్రిప్సు సూచనల ప్రకారమైనప్పటికీ, యుద్ధానంతరం బ్రిటిషు ధర్మకర్తృత్వం అంతరించవలసిందే కదా. అమెరికాలో గాంధి జయంతి సమావేశ సందర్భంలో లూయీ ఫిషరుగారన్నట్టు భారత జాతీయ ప్రభుత్వ మేర్పరచి, అధికారం ప్రజలపరం చేయటానికి ప్రభుత్వం నిరాకరించేంతవరకు, హిందూ మహమ్మదీయులను విభజించటానికి పాలకులకు ఎల్లప్పుడూ సాధ్యమే. గాంధి జిన్నా సంభాషణలను గురించికూడా, ప్రస్తుతస్థితిలో తాము కదల మెదలకుండా వూరుకోవటమే ప్రభుత్వ కర్తవ్యమని ఎమెరీగారు చెప్పినమాట వారి పూర్వోక్త వైఖరికి అనుగుణంగానే వుంది. అమెరికాలోను, బ్రిటిషు వర్గాలలో అక్కడక్కడనూ భారత ప్రజాశయాలకు సుముఖులు కొందరు కనిపిస్తున్నా, ఎమెరీ, చర్చిల్ ప్రభృతులు అధికారంలో వుండేంతవరకు భారత ప్రజాశయం ఈడేరటం దుర్లభం. ఐకమత్యంతోనూ, స్వయం సహాయంచేతనూ భారతీయులే దేశ స్వాతంత్ర్యాన్ని సాధించుకోవాలి.

యుగోస్లావియాలో శత్రుసంహారం

రష్యనుసేనటిటో సేనల సంయుక్త కృషి

మాస్కో, అక్టోబరు 5: బెల్‌గ్రేడ్‌కు ఈశాన్యంగా 10 మైళ్లలోనూ డాన్యూబ్ నదికి పుత్తరంగా 2 మైళ్లలోనూ వున్న పాన్సీలో తమ పక్షమైందని రష్యన్ ప్రకటన చెబుతోంది

రష్యాసేనలు టిటోసేనలు కలసి యుగోస్లావ్ రంగంలో శత్రులకసియరంచుచున్నవి. టర్నూ సెవ్రిన్‌కు సైబు తిగా శ్రేష్ఠమైన జర్మన్ ఆల్పైన్ సేనలు రష్యన్లతో పోరుచున్నవని రెడ్ స్టార్ వ్రాస్తోంది గహనాతిగహనమైన మిట్ట ప్రాంతముల జగాకబోట సోవియట్ ట్రక్కులు కదలకపోవటంవల్ల కందకగాడి దండపైనా, నుర్రాలపైనా ఎద్దులపైనా రవళ్లను పనులు తీసుకుపోవటంలేదు.

బాల్టిక్ రష్యా రాష్ట్రాలకు అడ్మిరల్ త్రిబుట్ అధ్యక్షత రీగాసింగుశాఖలో ఓసెల్‌నీని చుట్టుముట్టడానికి సమాయత్తమవుతోంది. శీఘ్రముట్టడి ఏర్పాటులు ఇంకా కట్టుదిట్టం చెయ్యదలచుకున్నారు.

అర్నహెం వైపుకు మిత్రదండయాత్ర

టిల్బర్గుకు 5 మైళ్ల దూరంలో మిత్రసేనలు

బర్లిను, అక్టోబర్ 5: నేడు జర్మను ప్రభుత్వం ఇలా ప్రకటించింది:

జెన్జియం, హాలండు సరిహద్దులవద్ద అవగా అన్నహెంకు పైరృతిగాను జెన్నెప్ యిరువైపులను పోరాటం తీవ్రంగా సాగుతోంది. టర్న్‌హవుటుకు ఉత్తరంగా మిత్రసేనలు కొత్త ప్రాంతాన్ని ఆక్రమించాయి పావాయి అడవిలో అమెరికను సేన కొత్తదాడులను సాగిస్తోంది. వోజ్జెస్ కొండలవద్దకూడా అమెరికనుసేన కొంత విజృంభిస్తూంది.

జనరలు డండ్సీగారు బ్రిటిషు సేనను ఆర్నహెం వైపుకు నడిపిస్తున్నాడని రూటరు ప్రత్యేకవిలేఖకి తెలియచేస్తున్నాడు. వంతెనకు 2 మైళ్ల దూరంలో తీవ్ర పోరాటం జరుగుతోంది.

ఇదివరలో అర్నహెంవద్ద ఆకాశగోడుగులతో చాలా పెద్ద సేనను మిత్రమండలివారు దింపియుండెను. కాని ఆ మిత్రసేన యంతయును తిగి అచటినుండి తొలగించి వేయబడినది. తిరిగి యిపుడు మిత్రసేనలు అర్నహెం మీదకు మెట్టపటాలములతో దండయాత్ర సాగిస్తున్నాయి. రైనునది దిగువభాగంలో ఉన్న వంతెనవద్ద పోరాటం సాగుతోంది. కొంతవరకు మిత్రసేన యీ ప్రాంతంలో ముందంజ వేస్తోంది. పానరుడెన్సు కాల్వపైపుకు మిత్రసేన 6 మైళ్ల వరకు విస్తరించిన రంగంలో పురోగమించుచున్నది. యీ బ్రిటిషుసేనకు ఎదమపార్శ్వ ప్రదేశంలో జర్మనుసేన బలంగా ఉంది. కాని హెర్టోజెన్‌బోష్ వైపుకు బ్రిటిష్‌సేనచొచ్చుకొనిపోతోంది. జనరలు డెంప్సీగారి బ్రిటిషుసేన హాలెండులో 18 రోజులునుంచీ దండయాత్ర సాగిస్తోంది. అందువల్ల దక్షిణ దిశను అంటువర్పు-టర్న్‌హవుటు కాల్వ వెంబడిసే జర్మను పైపక్రేణి విచ్ఛిన్నమైపోతోంది ఈబ్రిటిషుసేనకు యెడమవైపుగా అనగా పశ్చిమంగా వున్న 1 లక్ష జర్మను సేనపై నిర్బంధనం ప్రాప్తించేటట్లుగా వుంది.

అంటువర్పుకు ఉత్తరంగా

అంటువర్పు నగరానికి వాయవ్యంగా కెనడా సేన 8 మైళ్లు ముందుకు పోగల్గెను. అచటి జర్మను సేన ఇంకా వాయవ్యంగా పాపోతోంది. వాల్చెర్న్‌దీవికి ప్రవేశమార్గంలో ఉన్న బెర్గెన్‌ఓప్‌జూంవైపుకు పారిపోతోంది. వాల్చెర్న్ వద్దనున్న సముద్రపుకట్టను బ్రిటిషు విమానాలు బాంబులువేసి ధ్వంసంచేసినందున సముద్రజలం కటతెగి లోనికి వెల్లువలై వస్తోంది. వాల్చెర్న్‌వద్ద జలప్రళయంగా ఉంది. అంటువర్పు టర్న్‌హవుటుకాల్వ ఉత్తర ప్రాంతంలో జర్మనులు మోడిపట్టుదలతో యుద్ధం చేస్తున్నారు.

ఘూటెను అనేకోట ఆకాల్వమీదనే ఉంది. ఆకోటలో జర్మనుసేన ఉంది. కోటను నలువైపుల మిత్రసేనలు ముట్టడించాయి. కోటలోని జర్మనులు చావుకు సిద్ధమై పోరాడుచుచేయున్నారు కెనడా సేనలు టర్న్‌హవుటును ఉత్తరంగానున్న 12 మైళ్లలో ఉన్న టిల్బర్గువైపుకు పోవుచున్నవి. టిల్బర్గుకు 8 మైళ్లు వైగతిగా ఉన్న పోపెలరా బ్రిటిషు సేన నేటి సాయంకాలం కట్టుకొన్నది.

మెల్బునది తూర్పు తీరమునుంచి ఇల్లోవరకు జర్మనులు తిరిమివేశారు కెనడా సేన హాలెండు సరిహద్దులలోఉన్న ఫుట్టెరకు చేరినది.

అంటువర్పుకు వాయవ్యంగా బ్రాసెట్టి కోటవరకు కెనడాసేన చేరింది. టర్న్‌హవుటునుంచి బెట్టవరకు శత్రువుని శ్రేణి పోసెలకు ఉత్తరంగా బ్రిటిషుసేనలు పురోగమించి పూర్వపు చేసిన ఇది టిల్బర్గుకు దక్షిణంగా 3 మైళ్లలో ఉంది. హిల్వరసుచెక్కు మిత్రసేనల వశమగుటవల్ల టిల్బర్గుకు 5 మైళ్లలో మిత్రసేనలున్నాయి.

ఓవర్ఫ్లాను ప్రాంతం అంతా ఈ బిసేల. అగుటవల్ల అక్కడ మిత్రసేన పెల్లగా ముందుకుపోతోంది.

పోపెలకు ఉత్తరంగా ఇంకా 3 మైళ్లు ముందుకు బ్రిటిష్‌సేన పురోగమించి న్యూకెర్క్ అనే గ్రామం ఆక్రమించింది. అందువల్ల టిల్బర్గుకు 4 మైళ్ల దూరంలోనికి బ్రిటిషుసేన వచ్చింది.

టిల్బర్గు చాలా ముఖ్యమైన కూడలి స్థానము. అందువల్ల టిల్బర్గుమీదకు మూడు వైపులనుంచి మిత్రసేనలు దానిని ఆవరించుచున్నవి.

అకెనుకు ఉత్తరంగా మిత్రసేనల పురోగమనం

లండను, అక్టోబరు 5: సీజ్‌ఫ్రీడు లైనువద్ద డ్రియంటుకోటకొరకై నేడు తీవ్ర పోరాటం జరుగుతోంది. ఆకోటలో సేల సాంగం ఒకటి ఉంది. దానిలోనికి అమెరికనుసేన ప్రవేశించింది.

నాన్సీకి యీశాన్యంగా 9 మైళ్ల దూరంలో జర్మనులు తిరుగదాడి చేయగా వెనుకటి తిరిమివేయబడినారు. డియూజీకి పైగృతిగా 7 మైళ్ల దూరంలో మరొక జర్మను తిరుగుదాడి వెనుకకు తరిమివేయబడెను.

అకెనుకు ఉత్తరంగా డీలెను కిర్చెను అనే ప్రదేశం ఉంది. ఈ ప్రదేశానికి దక్షిణంగా 7 మైళ్లలో ఉన్న పాలెంబర్గువద్ద కొత్తగా జర్మను శ్రేణులను అమెరికనులు కేదించారని నేడు జర్మను వార్తాసంఘం ప్రకటించింది. సీజ్‌ఫ్రీడు లైనులోని యూబాక్ అనే ప్రదేశానికి తూర్పుగా ఒకచోట అమెరికనులు ముందుకు పోచ్చుకొని పోయిరి. అక్కడ యిప్పుడు జర్మను టాంకులతో యుద్ధం జరుగుతోంది..

మామూలుగా కంటే నేడిచట జర్మను విమానాలు యధ్కువగా యుద్ధరంగంలోనికి వచ్చాయి. అమెరికను విమానాలు టన్నులకొలది బాంబులను జర్మను స్థావరములమీద వేయుచునే యున్నవి.

జర్మనుపర్పు అమెరికను వశమైనది

యూబాకనకు రెండుమైళ్లు దూరంగా ఉన్న బెర్గెన్ డోర్ఫ్ అనే చిన్న జర్మను పట్టణాన్ని అమెరికనుసేన పట్టుకొన్నది.

యూబాక్‌కు 1½ మైలు దక్షిణంగా ఉన్న పెర్చకుర్‌వద్ద జర్మను టాంకు దళమును అమెరికనులు వెనకకు తరిమివేశారు.

శాస్త్ర పరిశోధన

1000 నిపుణులను తయారు చేయదలచుట

మదరాసు, అక్టోబరు 5: పరిశ్రామిక శాస్త్రీయ పరిశోధన విచారణసంఘం నిన్న జరిగిన యిచటి సమావేశము ముగించెను. తిరువాంకూరు దివాను సర్. సి. పి. రామస్వామయ్యరుగారు నిన్నటి చర్చలలో పాల్గొనిరి. భారతీయ విశ్వవిద్యాలయములందు 500 మందిని, విదేశాలందు 500 మందిని 5 సంవత్సరములలో శాస్త్ర పరిశోధనలుచేయుటకు తగుఅవకాశములను గూర్చి యీ సంఘంవారు యోచించుచున్నారని ప్రకటించబడెను. విశ్వవిద్యాలయాల లెబోరేటరీలు, వృద్ధిచేసి పరిశోధన ఎక్కువ చేయుటకు గ్రాంటులివ్వాలని సూచింపబడెను. ఈ సంఘము యిటనుండి తిరువాంకూరు పోవును. సంఘాధ్యక్షులను సర్ ఆర్. కె. షణ్ముగం చెట్టిగారికి సభ్యులకు సర్ ముత్తయ్యచెట్టిగారు విందు చేసిరి.

ఎస్. బి. రంగాగారు

జెలిలో బాధ చికిత్సకై ఎస్. బి. రంగాగారు, డిటెన్యూ తంజావూరు ఆస్పత్రిలో చేర్చబడిరి.

బి. శేషారెడ్డిగారు

శ్రీ బొమ్మా శేషారెడ్డిగారి తండ్రికి జబ్బుగా నున్నందున ఒకసెల పెరోలుపై నిన్న తంజావూరు జెయిలునుండి విడుదలై నేడు మదరాసు వచ్చిరి.

దేశీయ వైద్యపాఠశాల తెరువబడును

దేశీయ వైద్యపాఠశాలయు, ఆస్పత్రియు విద్యార్థులకై తిరిగి 9 వ తేదీనుండి తెరువబడునని ప్రస్తుతం ప్రిన్సిపాలగనన్న జె. ఎస్. రాజరత్నంగారు ప్రకటించిరి.

మోసానికి శిక్ష

మదరాసు, అక్టోబరు 5: కన్యకాపరమేశ్వరి దేవస్థానం ధర్మముల కాషియరుగ నుండిన ఎం. రంగనాథం చెట్టి జులయి 15 – 17 తేదీలందు రూ 487 మోసంచేసి దీసుకొనెను నేరమునకై మేజస్ట్రేటుచే 4 నెలలు శిక్షవిధించబడెను.

పగలే రోడ్డుపై తనవద్ద యీ డబ్బు ఎవరో దోచిరని అతడు దొంగఫిర్యాదు చేసెను. అతనికి కాబూలి అప్పులున్నాయని తెలిసెను.

ఖాదీ ప్రతిష్ఠాపనమునకు ప్రభుత్వ గ్రాంటు

గూడూరు, ఎమ్మిగనూరు క్షామక్షేత్రములందును, బళ్ళారి, కర్నూలు మండలములందును మద్రాసు ప్రభుత్వంవారు కార్మికులను వృద్ధిపొందింపదలచుకొన్నారు. తాడ్పత్రి ఖాదీ ప్రతిష్ఠాపనకు రూ 4626 గ్రాంటు నిచ్చిరి. ఇందువల్ల రెండు సెంటర్లలో నూరుమంగళములో 200 మందికి నూలు వడుకుటలో తర్ఫీదు నియ్యవచ్చును. రెండు కేంద్రములలోనూ ఉత్పత్తియైన నూలు పైనా, బట్టపైనా రూ 866, రూ 1625 రాగలవు. అంతేగాక ప్రతిష్ఠాపనమునకు సాలుకు 3½% వడ్డీపై మూడేళ్లలో చెల్లించుకొనునట్లు రూ 4,000 బుణము గూడా మంజూరు చేయబడినదని మదరాసు ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

శ్రీ గోరుగంటల బ్రహ్మానందరావు గారి విడుదల

బళ్లారి, అక్టోబరు 4: గత ఏప్రియలులో బెజవాడలో జరిగిన రాష్ట్ర రాజకీయ సభల సందర్భమున అరెస్టుచేయబడి ఆరుమాసములు శిక్ష పూర్తిఅయినందున ఆలిపురం జైలునుండి నేడు శ్రీబ్రహ్మానందరావుగారు విడుదల చేయబడిరి. వీరు తూర్పుగోదావరిజిల్లా దుళ్ళిగ్రామవాసులు. జిల్లా ప్రధాన కాంగ్రెస్ నేతకులు.

రైల్వే ఉద్యోగుల సభ

నాయకుల విడుదల కోరుట

మదరాసు, అక్టోబరు 6: ఎం. ఎస్. ఎం. రైల్వే ఉద్యోగుల రెండవ వార్షిక సభ నిన్న చోటాదాసు సత్రములో జరిగినపుడు ఎస్. గురుస్వామిగారు అధ్యక్షత వహించిరి. ఎస్. సుబ్రహ్మణ్య నాయకరు కార్మికుల పతాకోత్సవం జరిపిరి. ఎం. చంద్రశేఖరనుగారు ఆహ్వానసంఘాధ్యక్షులు స్వాగతోపన్యాసము నొసంగిరి.

డా॥ సుబ్బరాయనుగారు ప్రారంభోపన్యాసము నొసంగుచు రైల్వేఉద్యోగుల జీతాలభివృద్ధి పెంచాలనిరి.

డా॥ అంబేద్కరుగారి తరగతి విభేదాలు రేకెత్తించే ప్రచారం బాగులేదనియు రంగుభేదాలు పూర్తిగా తొలగిపోతేగాని యీ యుద్ధం ముగిసి శాంతి చేకూరినా యింకో యుద్ధం రాకతప్పదనియు చెప్పిరి.

గురుస్వామిగారు అధ్యక్షోపన్యాసమునందు గాంధి జిన్నా రాయబారములు విఫలమయినందుకు విచారించుచు, డా॥ అంబేద్కరుగారి కార్మికశాఖ పరిపాలన బాగులేదనియు, అది కష్టము సేందుకు యీ తరగతి విభేదప్రచారం చేస్తున్నారనియు, నిమ్నజాతుల రక్షణకు అంబేద్కరు చేసింది దమ్మిడీ యెత్తులేదనియు, పరిశ్రమలందు కార్మికులు చాల బాగ తోడ్పడిరనియు చెప్పిరి.

మరికొంద రుపన్యసించినాకరి తీర్మానము లాలోచించబడెను. రాజకీయనాయకులను వెంటనే విడుదల చేసి నిర్బంధచర్య లుపసంహరించుకొని రాజకీయ పరిష్కారమునకు అనుకూల వాతావరణం కలుగుటకు ప్రభుత్వంవారిని కోరుచు తీర్మానించిరి.

రైల్వే ఉద్యోగులందరి జీతాలు రెండింతలు పెంచి, కరువుభత్యాలు కూడ యివ్వాలి. ప్రమోషను ప్రతిబంధకాలు తొలగించాలి. మదరాసులోని కేంద్ర ప్రభుత్వోద్యోగులకు యిస్తున్న స్కేలు రూ 60 లకనిపవేతనం యివ్వాలి అని తీర్మానించిరి.

ఎం. ఎం. గోవిందరాజనుగారు ఉపాధ్యక్షులుగను, సి. ఎస్ పురుషోత్తం, ఎం. చంద్రశేఖరనుగార్లు కార్యదర్శి కోశాధికారులుగను యెన్నుకోబడిరి.

వేదల సహాయ నిధి

కార్పొరేషను కమిషనరు విన్నపం

మదరాసు, అక్టోబర్ 10: కార్పొరేషను కమిషనరు పినాయిగారు యీ నగరంలో వేదల సహాయనిధి రూ 10 లక్షలు ధనికులంతా చందాలిచ్చి తోడ్పడాలన్న విన్నపం ప్రకటించిరి. ఇండ్లులేని వేదలకు యిండ్లు కట్టించుట, మురికిగూడెములు బాగుచేయుట, బిచ్చగాండ్రిబాధ తొలగించుట, నిరుద్యోగులుగ వచ్చినవారికి బసలిచ్చుట, తియ్య కష్టనష్టనివారణలకు యీనిధి వినియోగించబడును.

సిటీ రోడ్లకు గ్రాంటు

మిలిటరీ ట్రాఫిక్‌వల్ల నాశనమైన మద్రాసు కార్పొరేషను రోడ్డు మరమ్మత్తులకుగాను కార్పొరేషనుకు ప్రభుత్వమువారు 1½ లక్షలు గ్రాంటు ఇవ్వదలచిరని తెలియుచున్నది.

ఉద్యోగుల మార్పు

ఇ. కె. మోయి ఉద్దీనుసాహెబుగారు జిల్లా మునసబుగా నియమింపబడిరి.

కె. రామమూర్తిగారు డివిజనులు ఎలక్ట్రికలు ఇంజనీరు సెలవుమీద రాగానే ఎం. ఆర్. బి. రావుగారి స్థానానికి ఎలక్ట్రికలు ఇంజనీరుగ నియమింపబడిరి.

ఎం. కేశవమన్నిని నాయకుగారు చిత్తూరుజిల్లా ఫారస్టు, ఆఫీసరుగ నియమింపబడిరి. అక్కడున్న జె. పెద్దలక్ష్మయ్య నాయకుగారు అసిస్టెంటు కన్సర్వేటరుగ నియమింపబడిరి.

స్కాట్ బ్రౌనుగారికి 9 వ తేదీ అక్టోబరునుంచి మరి 14 రోజులు సెలవు పొచ్చింపబడింది.

టి. ఎస్. రామలింగ అయ్యర్‌గారి స్థానానికి గవర్నమెంటు లోకల్ అడ్మినిస్ట్రేషను అసిస్టెంటు సెక్రటరీగా ఆర్. కృష్ణమూర్తి అయ్యగారు పనిచేస్తారు.

సీడెడ్ డిస్ట్రిక్టు కాలేజి లెక్చరర్ ఎస్. పి. భక్తవత్సల పట్నాయక్‌గారికి అక్టోబరు 31 వ తేదీ దాకా సెలవు పొడిగించారు.

స్విస్ కమిషనరుబోర్డు మెంబరు రా॥బా॥ అన. తాచారిగారు అక్టోబరు 14 నుంచి ఒకనెల సెలవుపై వెళ్లుచున్నందున వారిస్థానానికి రా॥ బా॥ పి. కె. జ్ఞానసుందరమొదల్యారుగారు పనిచేస్తారు. పి. కృష్ణస్వామిశెట్టిగారు కార్యదర్శిగానూ, అళిపందారుగారు అసిస్టెంటు సెక్రటరీగానూ పనిచేస్తారు.

ఎస్. ఎస్. పంట్రాయయ్యగారు బెజవాడ స్కూలు ఎలక్ట్రికల్ టెక్నికల్ ఇంజనీరు మదరాసు ఎ ఆర్. పి. ఇంజనీరుగ మార్చబడిరి.

కె. అబాత్యాలింగారు సెలవునుండి రాగానే బెజవాడ స్కూలుకి నియమించబడిరి.

హిందూపురంలో ప్లేగు

జాడ్యపు తీవ్రత తగ్గలేదు

ప్రజలు నగరాన్ని ఖాళీచేసి పోవుచున్నారు

(స్వకీయవిలేఖరి)

హిందూపురం, అక్టోబరు 5: ఇదివరకు ఇచ్చట మొత్తము 118 మందికి ప్లేగు కలిగి 80 మంది అధికారికత్యా చనిపోయినట్లు స్థానిక ఆరోగ్యశాఖవారి రిపోర్టు తెలియచేయుచున్నది. మొన్నను కూడ యిచట ప్లేగు ముప్పుకికి తగిలి ఒకరు మరణించిరి. వ్యాధి ఎంతమాత్రమూ దిగుముఖము కాలేదని దీనివల్ల స్పష్టమగుచున్నది. పురములో పడమటి మరియు ఉత్తరభాగములు తప్ప తక్కిన భాగములన్నియు పూర్తిగా ప్రజలు ఖాళీచేసిరి. గుడిసెలకు వలసిన సామాన్లు దొరకుట అతి దుర్లభమైనందున వ్యాధి తీవ్రత ఎంత హెచ్చినా ప్రజలు ఒక్కతూరిగా పట్టణమువిడిచి వెళ్లజాలకున్నారు. ప్రతిరోజు కొంతమంది పురినుండి వెళ్లుతున్నారు. గుడిసెసామాన్లు దొరకనందున ప్రజలు తమ యిండ్లను పడగొట్టి వాకిండ్లు, వలక సామాన్లు మొదలగునవి తీసికొనిపోతున్నారు. మధ్యతరగతి ప్రజలు నానా అవస్థలకు లోనగుచున్నారు. కూలితోను, భిక్షాటనముతోను బ్రతుకుచుండినట్టి ప్రజలు పురమును వదలి వెళ్లినందునను, ప్లేగువల్ల మిల్లులలోను, తదితరచోట్లను జరుగవలసిన పనులు జరగనందున చాల తొందర్లు పడుచున్నారు. ప్లేగువ్యాధి క్యాంపులకుకూడ వ్యాపించినది.

నివారణ కార్యక్రమము

ప్లేగునివారణ కమిటీవారు సాధ్యమైనంతవరకు బీదలకు అన్నాదులను హరిజనులకు తదిత

విరేచన బద్ధకం

ఉపేక్ష చేయవద్దు

అట్లా చేస్తే

1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమౌదుట
10. ఇంకా-యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను. నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అవి తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3

చీట్ల పేకలు ప్లేజు కార్డు గ్రోసు రు. 48/-
సుపీరియర్ ఆర్టు కార్డు రు. 84
వివరములకు:
Dnyan Sagar Litho Press, Bombay 4.

బహుమానము రు. 1,000.

మెనో లైఫ్ పిల్సు అనేవరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో చక్కబరచును. వెల రూ. 5-8-0 మెన్సో లైఫ్ స్పెషల్ ఋతుస్రావమును వెంటనే చేకూర్చుశక్తిగలది వెల రు. 12-4-0 గ్యారంటీ: సాంబ: 2 నం॥ తాత్కాలికముగా గర్భనిరోధానికి గొప్ప ఔషధము. వెల రు. 5-4-0. నిరంతర గర్భనిరోధమునకు రు. 10-4. వీటివల్ల గుణములేచిన నిరూపించువారికి రూ. 1000 బహుమానము.

KAVIRAJ L. SINGHA, (A.P.M.)
Gawalmandi, LAHORE. 3 (2-91)

తుప్పు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, పవాయివ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

పాపులర్ టాయ్‌లెట్ పౌడరు

మీ ముఖానికి మృదుత్వం, తేజస్సును చేకూర్చి సౌందర్యాభివృద్ధికి తోడ్పడుతుంది.

పాపులర్ టాయిలెట్ వర్క్స్,
40, రామకృష్ణన్ వీధి,
జి. టి., మద్రాసు.

7-10-44 ఫ్యాక్టరీ: తిరుచినాపల్లి. Tel: "VENKATESA"

ఒరిజినల్ వెంకటేశ డైమండ్లు

(మంచి కాంతి గలవి)

రిజిష్టర్డు ట్రేడ్ మార్కు

ఒరిజినల్ బేబీ స్పెషల్ డైమండ్లు

(నాణ్యమునకు పేరొందినవి)

షరాపు వర్తకులవద్ద ప్రతిచోటను దొరకును.
రాళ్లవేసినవగలు ఆర్డరుకు చేసి యివ్వబడును.

ప్రొప్రయిటరు: పి. నంబినాయుడు,
షరాపుమర్చంటు, బిగ్‌బజారు, తిరుచినాపలి.

ఏకగ్రీవముగా ఆమోదింపబడినది

స్వస్తిక్ కాస్టరాయిల్

SWASTIK

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్., బొంబాయి 15.

NAS

సేల్సుడిపో: 158 బి. బ్రాడ్వే, జి. టి. మదరాసు.

కర్నూలు జిల్లా ఆహారకమిటీ

పత్తిగింజల ఎగుమతిపై చర్చ

(మా విలేఖరులవద్దనుండి)

కర్నూలు, అక్టోబరు 3: కర్నూలు జిల్లానుండి బయటి ప్రదేశములకు పత్తిగింజలు యెగుమతి చేయుట విషయమై నిన్నటి దినం కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ యం. శేషాద్రిగారి అధ్యక్షతను జరిగిన జిల్లా ఆహారకమిటీ సమావేశములో చర్చ జరిగెను.

జిల్లాలోనున్న వివిధ తాలుకాలలోనున్న పత్తిగింజలను కావలసినచో బయటి ప్రదేశాలకు పంపవచ్చునని సదరు తాలుకాల తహశీల్దార్లు పంపిన రిపోర్టులు చదువబడెను.

పత్తిగింజలను జిల్లానుండి యెగుమతి చేసినచో జిల్లాలో పాలు నెయ్యి ధరలు విపరీతంగ పెరుగునని చెప్పుచు ఈ సూచనను శ్రీ రా॥ బ॥ పి. శేషారెడ్డి, పెలాల కొండయ్య, శ్రీ రామసుబ్బయ్యగార్లు ఆక్షేపించిరి. అందుపై ఈ విషయమును గూర్చి చర్చను కలెక్టరుగారు మరొక సమావేశమునకు వాయిదా వేసిరి.

ఆహార అధికోత్పత్తికొరకు బావులు త్రవ్వించుటకు ప్రభుత్వమువారు రైతులకు పాతికభాగము లేక ఒక్కొక్క బావికి రూ. 310/- మించకుండ ఉచితముగా యిచ్చుచున్నారని కలెక్టరుగారు తెలిపి ఈ విషయమై సభ్యులుకు, జాతీయ యుద్ధరంగ ఆర్డనెన్సుమును ప్రచారము చేయవలెననిరి.

శ్రీ చిలకమర్తివారికి సన్మానం-లలితకళా ప్రదర్శనం

గుంటూరు, అక్టోబరు 4: శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహ కవిగారి సన్మానసంఘ కార్యదర్శి శ్రీ కోదండరామశాస్త్రిగారి క్రింద ప్రకటన గావిస్తున్నారు:—

ఈ నవంబరు నెలలో గుంటూరులో జరగనున్న శ్రీ చిలకమర్తి సన్మాన మహాసభా సందర్భములో లలితకళాప్రదర్శనాలకు ప్రత్యేక అవకాశం యివ్వబడుతుంది. ఈ ప్రదర్శనాలలో పాల్గొనా తలంచినవారు ముందుగా సన్మానసంఘానికి తమ తమ ప్రదర్శనాల వివరాలను తెలియచేయవలెను.

1 పారస్వత గోష్ఠి, 2. నాటకాలు - హరికథలు - బుర్రకథలు వగైరా:— 3. భరతనాట్యం, 4. కావ్యగానం-మున్నగు ప్రదర్శనాలు జరపబడును.

ప్రజాభ్యుదయానికి తోడ్పడే రచనలకు మాత్రమే ప్రాముఖ్యం వుంటుంది. ఈ రచనలను ఒక ప్రత్యేకకమిటీ పరిశీలిస్తుంది

బందరు నాగస్వర కోవిదునకు సన్మానము

బందరు, అక్టోబరు 4: బందరులో నాగస్వరకోవిద శ్రీ దాలిపర్తి పిచ్చిహరిగారి సన్మానమునకు, ఏర్పాట్లు చేయబడుచున్నవి. ఈ సన్మానమునకు జిల్లాలోనున్నవారు ప్రోత్సహించి తమ విలాసములను సన్మానసంఘ కార్యదర్శి శ్రీ బల్లభుండి వెంకట సీతారామశాస్త్రిగారికి పంపవలెనని సన్మానసంఘమువారు కళాభిమానులను హెచ్చరించుచున్నారు.

శ్రీకలిదిండిసన్యాసిరాజుగారి మరణం

యలమంచిలి, అక్టోబరు 5: శ్రీ కలిదిండి సన్యాసిరాజుగారు, తమ 49 వ యేట భార్యను, బంధుమిత్రులను, సంతాపమున ముంచి పరమపదించిరి. వీరు 1903 లో స్థిరవిద్యవృత్తిలో ప్రవేశించిరి. 1931 సం. లో విశాఖపట్టణం జిల్లాబోర్డుకు ప్రథమ సెక్రటరీ పదవిని వహించారు. తదనంతరం, ఉదకమండలం, తెజవాడ, కాకినాడ పురపాలక సంఘాలకు కమీషనరుగా పనిచేసి, మళ్లీ 1942 లో విశాఖపట్టణం జిల్లాబోర్డు సెక్రటరీ పదవిని స్వీకరించారు. వీరికి తొమ్మిదుగురు కుమార్లు, ముగ్గురు కూతుళ్లు.

నేడు బోర్డుహైస్కూలు మూయబడినది.

కీ॥ శే॥ పి. భీమరావుగారు

బల్లారి, అక్టోబరు 4: బల్లారిలో ప్రముఖ న్యాయవాదిగా నుండిన పి. శివరావుగారి కుమారుడైన, పి భీమరావుగారు ఆదివారము ఇచ్చట మరణించిరి. 45 వ ఏట భార్యా, 5 గురు పిల్లలను విడిచి అకాల మృత్యువాతపడినందుకు సంతాపము తెలుపుచు, వీరు అధ్యక్షులుగా నుండిన సహకారసంఘ సమావేశములో నిన్న సంతాప సూచకతీర్మానము కూడింపబడెను. భీమరావుగారు పూర్వము "హిందూపత్రిక" విలేఖరిగా నుండిరి.

కీ॥ శే॥ సబ్బినీడు కృష్ణారావుగారు

బందరు, అక్టోబరు 4: పోలీసు ప్రాసిక్యూటింగు ఇన్‌స్పెక్టరు పని చేసి ఫించన్ తీసుకొనిన శ్రీ సబ్బినీడు కృష్ణారావు పంతులుగారు మొన్న సాయంకాలము వారి 60 వ ఏట పరలోకగతులైరి. వీరు కీరపండరీ క్షేత్రమునకు పండరీనాథుని దేవాలయనిర్మాణమునకు ఆరు ఎకరముల భూమిని ధర్మము చేసిరి.

పోలీసుకు ప్రమాదము

చీరాలవద్ద సంఘటనము

(మా విలేఖరుల వద్దనుండి)

చీరాల, సెప్టెంబరు 30: నిన్న ఉదయం తీవ్రముగా దెబ్బలు తగిలిన ఒక మిలిటరీ ఉద్యోగిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చింపబడెను. మెడికల్ ఆఫీసరు శ్రీ యుత సి. బి. యతిరాజులుగారు చికిత్స గావించుచున్నారు. ఈ విషయమై విచారించగ తెలిసిందికథనము తెలియనచ్చుచున్నది. మొన్న రాత్రి చెన్నపట్నం పోవు నెం 32 ప్యాసింజరు చీరాల స్టేషను దాటి వెళ్ళుచుండగా ఒకకంపార్టుమెంటులో ఒక మిలిటరీ సోల్జరు ఒక పెట్టెనుండి మరియొక పెట్టెలోనికి వెళ్లుటకు ప్రయత్నించుచుండగా మెట్టుజారి క్రిందకు ప్రక్కగా బడెను. తలమీద గాయములు పడెను. రైలుగార్డుయాంచి రైలును ఆపెను. బండి కొంతదూరము వెళ్లి నిలిచితిరిగి వెనుకకు వచ్చి పడి వానిని తీసుకొని రైల్వే స్టేషనులో వప్పజెప్పిరి రైలు యీదుకై 110 నిమిషములు ఆగినది. వానిని ఆసుపత్రిలో చేర్చించిరి. గార్డు అతనికి వెంటనే ప్రథమ చికిత్స చేసెను. క్షతగాత్రుడు క్రమేణ ఆరోగ్యము పొందుచున్నాడు

హిందుపురంలో రేషనింగు నేరములు.

హిందూపురం, అక్టోబరు 4: రేషనింగు డిపో గేటులో ప్రజలవద్ద లంచము తీసుకొన్నాడన్న విషయము స్వయం కనిపెట్టి హిందూపురము రేషను ఆఫీసరుగారు పరిగి గేటులో నున్న కావలివారిని, బాసిత్, ఖుద్దూస్ అనువార్లను ఒకనిని ఉద్యోగము నుండి తొలగించి మరొకనిని సస్పెండు చేసిరి.

రేషను రూల్సుకు విరుద్ధంగా బియ్యమును హిందూపురమునకు మేళాపురము నుండి అశ్వర్థప్ప అను వాతడు తీసికొని వచ్చుచున్న వానిని రేషను చౌకీదార్లు అడ్డగించినందున మేళాపురము మహమ్మదీయులు సదరు చౌకీదార్లను కొట్టినారు. కేసు జరుగుచున్నది.

ఎలమంచిలిలో సత్రయాగం

ఎలమంచిలి, అక్టోబరు 2: రెండు నెలలు సుందరకాండ పారాయణము శూలినీదేవీ స్తోత్రము జరిగిన పిమ్మట సెప్టెంబరు 30 వ తేదిన ఇచ్చట సత్రయాగము ప్రారంభింపబడినది. శ్రీ సీతారామ రాజలింగేశ్వర ఆలయములలో సహస్రనామ పూజలు గంగాభిషేకములు, మంత్రజపములు పారాయణములు, సంకీర్తనలు పురాణకాలక్షేపములు ఉపన్యాసములు నెలదలగనవి 18 నెలల కాలం జరుపుటకై యాగం ప్రారంభించినవారు రుద్రేశ్వరుడు. ఉపజ్ఞాప్రభు రేళక్షేమముకొరకు ఈ యాగము నిర్దేశింపబడినది. యాగమునకు ధర్మకర్తలు శ్రీ అప్పల వీ భద్రుగారు, కార్యబ్రహ్మ శ్రీ మారేళ్ల రామచంద్రశాస్త్రిగారు.

ఉత్తరవిశాఖలో అన్నసత్రములు

శ్రీకాకుళం, అక్టోబరు 3: శ్రీకాకుళం తుఫాను బాధానివారణ సంఘమువారు శ్రీకాకుళంలో యేర్పాటుచేసిన బీదల వసతిభోజన సత్రమునందు నిత్యము రెండు పూటల అన్నపానీయము లొసంగుటయేగాక, దసరానాడు పిండివంటలతో నాగాయణశెట్టి, జగన్నాథ మేస్త్రీగారు భోజనములు పెట్టిరి.

ఇట్టి భోజనవసతిగృహములు గాలివాన సోకిన సముద్రతీరాన కేంద్రములలో ప్రభుత్వంవారు ప్రజాసంస్థల ద్వారా యేర్పాటు చేయించి తగు సహాయ సంపదలను చేయవలసినవని రనియు, మోసబదర్, శ్రీ కూర్మా, కళింగపట్నం, పోలాకి, దంసు లక్ష్మీపురం, కోటూరు, నౌపడా కేంద్రములుగా ఏర్పాటుచేయుదురని తెలియుచున్నది.

ఆంధ్రవైద్యమండలి సర్వసభ్య అవసర సమావేశము

పై సమావేశము ఈ నెల 10 వ తేదిన తెనాలిలో మండలి కార్యస్థానమున జరుగును. ముఖ్యమైన విషయములు చాలా అవసరంగా చర్చింపబడును. సభ్యులందరు యిచ్చ ప్రత్యేక ఆహ్వానముగా తలంచి తప్పక దయ చేయవలెనని అధ్యక్షులు వేదాల తిరుమల వెంకటరామానుజస్వామిగారు ప్రకటిస్తున్నారు.

ఏలూరులో కాటన్ మార్కెట్టు జూదమునకు అరెస్టులు

ఏలూరు, అక్టోబరు 1: గత రాత్రి ఏలూరు పోలీసు సబిన్‌స్పెక్టరు యస్. అప్పయ్యనాయుడుగారు, శ్రీ బోడిసెట్టి నుంకేశ్వరరావుగారింటిపై దాడి చేసి, అందు న్యూయార్కు కాటన్ మార్కెట్టు జూద మాడుచుండిరని, 1. బోడిసెట్టి శ్రీరామమూర్తి, తోట అప్పారావు, సన్నిధి సుబ్బారావు, కిర్వారపు రామనాథంగార్లను అరెస్టుచేసి, వారివద్దనున్న, రు 45/- లు, జూదమునకు సంబంధించిన వస్తువులు స్వాధీనపర్చుకొనిరి. వైవారు తరువాత బెయిలుమీద విడుదల చేయబడిరి. (స్వ. వి.)

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 6:

వేరుసెనగ: (531 పౌ॥ లా॥ 1 కి ఎక్సు కోస్తా గిద్దంగులు) క్రొత్తరకం పెషిన్‌పప్పు డిలా ఆఫీసువెల 54-4-0. 57-0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1 కి చెక్కురకం సాదులేదు ఎక్సుపెల్లర్ సేల్సుటాక్సు రోజు నా హా 140 0-0 పెంగాయ నూనె 38 పౌను గంటడబ్బా 1 కి 18-6-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరగుచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పవర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 11 వ రకం 170-0-0

చక్కెర: కాన్పూరు 47-5-6. 47-6-9: బంగారు, పెండి: సవరను 1 కి (చిల్లరధర) 46-4-0 పెట్లాబంగారు. తులం 69-0-0. పీమపెండి తులము 100 కి (రెడి) 125-0-0 తులం పెండి 1 కి 1-5-0.

సేల్సుటాక్సు, ప్రత్యేకం

నూలుధరలు

మదురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 13-0-3. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 10-0-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-8-6. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 26-7-0. కాయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 13-1-3. 40 నెం. కామదేను (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కొత్తరి మొదటిరకం (5 పౌ) 19-8-6. 60 నెం కొచ్చిన్ (5 పౌ) 19-8-6. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 26-7-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 35-1-0.

న్యూయార్కు వస్త్రమార్కెటు

న్యూయార్కు, అక్టోబరు 5:

న్యూయార్కు వస్త్రి: అక్టోబరు 22-08/22.09 డిసెంబరు 21.94 / 21.95 జనవరి 21.88 / 21.88 మార్చి 22.00 / 22.00 మే 21.98½ / 21.98 జూలై 21.68 / 21.68

మిడ్లింగ్ హోజరు 22.43

డిసెంబరు (గరిష్టధర) 21.97
(కనిష్టధర) 21.93

డిసంబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	21.93
నిన్న ..	21.96
నేటి ముగింపు వెల	21.94
నిన్న ..	21.97

అక్టోబరు 6: బొంబాయి ధరలు:

జరిలా వస్త్రి	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
మార్చి	415-8-0	414-8-0
మే	424-4-0	423-0-0
వెండి హాజరు	123-4 0	124-0
,,నెటిల్మెంటుబటువాడా	121-8-0	122-4
బంగారు హాజరు	68-1-0	68-1
,,నెటిల్మెంటుబటువాడా	67-9-0	67-9
నవరను	45-12-0	45-12

నోటీసు

హిందూపురం మునిసిపాలిటీ

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 31-3-1945 తో అంత్యమగు పరియవ్వడకు గ్రైలు, పేకల మార్కెట్టులో ఫీజును వసూలుచేయు స్వాతంత్ర్యము మునిసిపలీ ఆఫీసు వద్ద 11-10-44 నేటి సాయంత్రం 3 గంటలప్పుడు బహిరంగముగా పునర్యాలం వేయబడును. యాలంకు సంబంధించిన వివరములు మరియు షరతులను ఆఫీసు నోటీసుబోర్డుపైన చూడవచ్చును.

ముహమ్మద్ బషీర్ అహమ్మద్,
స్పెషల్ ఆఫీసరు.

బహిష్టు వికారములేకపైన నలే 4, 5 దినములలో నిలిచిపోయినచో "ఋతుప్రవర్తిని" వాడిన తప్పక 24 గంటలో గుణము కన్పించును. చెడుపుచేయదు. ఖరీదు రు 2/8. సంతాన నిరోధమునకు "పర్వతి" శాస్త్రీయము రు. 3-0-0. తాత్కాలికము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.

Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore, Calcutta.
Stockists:-Appah & Co., Esplanade, Madras

పేటెంటులు, ట్రేడ్ మార్కులు

పేటెంటులు, డిజైనులు పేటెంట్లద్వారా రక్షింపబడును. ట్రేడ్‌మార్కులు రక్షణలు, అపీలులు, కేసులు నిర్వహింపబడును. లాయరుతో సంప్రదింపులు జరుపబడును. ఫీజులు సరసము. వివరములకు పో. బా. నెం. 10810, కలకత్తా.

రెండవ వారము ప్రభాత్‌లో 7—10—44 శనివారం నుండి

మినర్వా మూవీటోనువారి

"పఠాణ్-కా-సౌదాగర్"

నటించినది:

మీనా—ప్రీలా—జిల్లూ.

రేట్లు, ఆబలు, మ్యాటినీలు మామూలు.

4-వ వారము!

★ స్టార్ ★

బాంబే టాకీస్ వారి

సంగీతమయ చిత్రము.

దేవికారాణి - జైరాజ్ నటించిన

"హమారీ-బాత్"

ఆబాలగోపాలము హర్షించి పొగడిన చిత్రము.

రోజూ 2 ఆటలు సా॥ 6-30, రా॥ 9-30 గంటకు.
శని, ఆదివారములు మ॥ 3-15 గంటలకు, మ్యాటినీలు.

జోస్యం అవసరం లేదు

కొద్దిరోజులలో ధరలు ఎక్కువగనో తక్కువగనో మీ కెవ్వరు జోస్యం చెప్పవలసిన అవసరం లేదు. 1944 వ సంవత్సరపు అనుభవ జ్ఞానాన్ని బట్టి, ధరలు తప్పక తగ్గేమార్గంలోనే ఉన్నవని అందరికీ నమ్మకం కలిగియున్నది. ఎటుచూచినా వెలలు తగ్గుతూ ఉండడం కనబడుచున్నది. ధరల కంట్రోలు ఏర్పాటు వల్లన, అధిక లాభాశాపరులకు పట్టుదలతో శిక్షలు విధించడంవల్లను, ధరలుతగ్గడం జరిగినది. వెలలు తగ్గుతున్నవి గదా అని ఇప్పుడే ఉన్న డబ్బంతా పెట్టి ఏవేవో కొనేసి నష్టపోకండి.

తథారుచేయబడే సామానులు, వస్తువులు, భూమి, ఇళ్లు, నగలు-సొమ్ములు-కొనడంలో డబ్బుపెట్టుబడి పెట్టేయ్యడానికి ఇది సమయం కాదు. కొంతకాలానికి వీటివెలలు తగ్గిపోయితీరును. నేడు 100 రూపాయిలు పెట్టికొన్నవస్తువు ఖరీదు సంవత్సరంలోపునే 70 రూపాయిలకో ఇంకాతక్కువకో దిగిపోవచ్చును.

ఈ రోజులలో డబ్బు నెయ్యడానికి సర్వోత్తమమైన పెట్టుబడి మార్గాలివి:— ఇన్సూరెన్సు (భీమా), సహకారసంఘాలు, సేవింగ్సుబ్యాంకు అకౌంటు, పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు, ప్రభుత్వబుణాలు, చేతియనేవింగ్సు సర్టిఫికెట్లును.

బట్టలు, లోలుసామానులు, ఆహారధాన్యాలు మొదలైనవాటి ధరలు తగ్గిపోతున్నవి. కంట్రోలు ఏర్పాట్లు ఎక్కువపుతున్నవి. కఠినంగా అమలు జరుపుతున్నారు. తప్పకుండా ధరలు ఇంకా తగ్గిపోయి తీరును.

వీలైనంత ఎక్కువగా కూడికపెయ్యండి. మిగిల్చినదంతా పెట్టుబడిపెట్టండి

దేశీయ యుద్ధరంగంవారు దేశీయులకు చేసే విజ్ఞప్తి.

AAA 1115 TG

రాజా స్నో

మొటిమలు రేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

పెదరుకు వల్లదనము చేకూర్చును. పట్టువంటి పెత్తని కురులను పెంచును.

జాతకఫలములు

జననలేఖ జననకాల పుటియలుగాని. ప్రస్తుత యింటిమీద వయస్సుతో 2 అరచేతులయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యములు, కళత్రసుఖము. సంతానము, ఉద్యోగము మొదలగు 25 ఫలములు వ్రాసి రు 2/4/- లకు వి.పి.గా పంపబడును. 5 ప్రశ్నలకు (ఒక జాతకముకు సంబంధించినవి)గాని ఒక సంవత్సర మాన ఫలములకుగాని రు 1/4/- లు అగును. (జాతకాలు గూడ యీయబడును.)

ఆకెళ్ల వెంకటశాస్త్రి,

గోపాలపురం & పోస్టు (వయా) తణుకు, (ఎం. ఎస్ ఎం. రైల్వే) తూ॥ గోదావరిజిల్లా.

సుఖప్రసూతి

ఇది గర్భిణులకు ఆప్తబంధువు. అర్తవ దోషము, గర్భస్రావము మున్నగు విపత్తులను పరిహరించి సుఖప్రసవమును కలిగించును. తల్లి శిశువుల ఆరోగ్యమును సంరక్షించును. గర్భసంరక్షణ క్షేమణములలో అద్వితీయమైనది.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోరు

ఇరు మోడల్ మిదిరాస్

కస్తూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం. కైఫస్, కైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ N. N. SEN & CO., LTD.,

AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,

18/1&19, Lower Chitpur Road CALCUTTA.

లోకల్ స్టాకిస్టులు:

రవి అండ్ కో, బందర్ వీధి, మద్రాసు.

Allenburys Glycerine & Black Currant PASTILLES

అలెంబరీస్ పాస్టిలెస్

ఆదగ్గును నివారించును.

P-1-31

పండిత నౌరి రామశాస్త్రులవారి

ఆయుర్వేద నిలయములో

అన్నిజాతి ఆయుర్వేద ఔషధములు దొరకును. అన్నివ్యాధులకు చికిత్సచేయబడును.

బెజవాడ.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

"ఇండియాలో గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంకు" (స్థాపితము:—1911 డిశెంబరు)

అమ్మకమైనబడిన మూలధనం	రు 3,50,00,000	తెల్లించిన మూలధనం	రు 1,68,13,200
తరంగాలేసిన మూలధనం	రు 3,36,26,400	రిజర్వు, తదితర ఫండులు	రు 1,48,32,000

తి 30-6-44 వరకు డిపాజిట్టు మొత్తం రూ. 89½ కోట్లకుపైగా

హెడ్డాఫీసు: మహాత్మాగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.

ఇండియాలో అంతటా 230కిపైగా బ్రాంచీలు, సబ్‌ఆఫీసులు గలవు. మానేజింగు డైరెక్టరు: హెచ్.సి.జాఫ్లెర్, కె.పి. జైరెక్టర్లు:—సర్ హెచ్. పి. మోడి, కె.బి.యి. (చైర్మన్), హరిదాస్ మూలజీదాస్‌గారు, అర్‌జేకర్ బి. దుబాష్‌గారు, డిప్యూటీ సి. రోమన్‌గారు, బిల్‌దాస్ కంజీగారు, నూర్ మొహమ్మద్ ఎం. చినోయ్‌గారు, బాబూ జాదాదాబాయ్ లాంగాగారు. దరఖాసే ముల్‌రాజ్ భాటియాగారు. అన్నివిధములగు బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

దక్షిణ ఇండియా బ్రాంచీలు:—అదోని, అల్లెప్పి, బెంగుళూరు, బెజవాడ, కొచ్చిన్, కోయంబత్తూరు, కోన్(ప్రోబాబలం), ఎర్నాకులం, గుంతకల్, కోయిల్ పట్టి, కర్నూలు, మంజేరి, మధుర, నందాల్, నెల్లిట్, పాల్లక్కాడు, సేలం, తిరుప్పూరు, ట్రిచూరు, తూత్తుకుడి, ఉడమలపేట, విరుధునగర్, తిరువర్వేలి, కడప, మూర్తోర్డు, తాడేపల్లి, రాజమండ్రి, తిరువిసావల్లి క్వీలన్, వీలూరు, గుంటూరు, కానూర్, దిండిగల్, కరూర్, కుంభకోణం, రాజపాలయం, తిరువారూర్, పొదేపల్లి కూడెం.

లండన్ ఏజెంట్లు:—బార్‌క్లేస్ బ్యాంక్ లి॥ మెసర్సు మిడ్‌లాండ్ బ్యాంక్ లి॥ న్యూయార్కు ఏజెంట్లు:—ది గ్యారంటీ ట్రస్టు॥ కంపెనీ ఆఫ్ న్యూయార్కు.



లోకల్ డీలర్లు:—

ది జనరల్ ఇలెక్ట్రికల్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

మౌంట్ హౌస్, మౌంట్‌రోడ్, మద్రాసు.

మరియు, బెంగుళూరు, కోయంబత్తూరు, హైదరాబాదు.

మిలిటరీ సర్వీసులవల్ల సివిలియను సప్లయిలకు అవకాశములేనందుకు విచారించుచున్నాము.

శిశువుల చర్మాన్ని చల్లగాను, పగలకుండాను వుంచుతుంది.

కిడ్డలకు కూటికూర టాల్కంపౌడరు Cuticura Talcum Powder వాడండి—కోమలమైన చర్మానికి అదే మంచిది.

కూటికూర టాల్కం పౌడరు

CUTICURA TALCUM POWDER

టెలిగ్రాము: "జ్యోతి" తిరుచినాపల్లి. రిజిష్టర్డు నెం. 4780

జ్యోతి స్పెషల్ & సన్‌బ్రైట్

వజ్రములు

మా ఫ్యాక్టరీ రయారింపు.

ప్రతి ఆర్డరు గమనింపబడును

అన్నిటిలో చరాపు అంగళ్లలో దొరకును

తయారుచేయువారు: K. అళగియ మనవాళన్ శెట్టి & కో., జ్యాయలర్సు — తిరుచినాపల్లి.

జిన్నా నిజమైన ముస్లిము కాడు

పవిత్రరంజాన్ రోజుల్లో సిగరెట్లు తాగేవాడేనా?

ముస్లిం మజ్లీ నాయకుని నిశిత విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 5: అఖిలభారత ముస్లిం మజ్లీసంఘాధ్యక్షులైన ఎ. యం. ఖ్వాజాగారు పత్రికలకు ఈ క్రింది ప్రకటన పంపారు:

"ఇంకవారూ ఏ కొద్దిమంది విషయాలలో మాత్రమే అసాధ్యమని తెలిసివుండిన విషయం ఇప్పుడు ప్రపంచమొత్తానికే అది అసాధ్యమనుటూ ఆచరణరూపాన బాగా తెలిసి పోయింది. వ్యవహారపరిష్కారం చేసుకోవాడదని శపథంపట్టి కూర్చున్నవాడితో పరిష్కారమెట్లు కుదురుతుంది!

గాంధీ - జిన్నా సంప్రదింపులు జరిగే సమయంలో మావారంతా నోరు తెరవకుండా సంపూర్ణ మౌనవ్రతం నెరవేర్చినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. తప్పనిసరిగా కనిపించిందే అయినా వారి సంభాషణల వైఫల్యవిషయంలో మావారు అడ్డు వెళ్లిన పాపాన పోయినవారే కారు. ఈ విషయంలో ఎంత నెమ్మకినా ఎవరూ మా ముస్లిం మజ్లీలపైన చింతాకంత నేరంకూడా మోపలేరు. అధికారం భారతీయులచేతులకు అప్పగించడానికి ఇష్టపడకుండా వున్నట్టివారి చేతుల్లో కీలుబొమ్మలై ఆడుతూవున్న వ్యక్తుల చేతుల్లో నా ముస్లిముల భవిష్యత్తును - కాదు కాదు, అఖిలభారత భవిష్యత్తును వదలిపెట్టడం? రామరామ! కూడనేకూడదు.

సంభాషణలు విఫలమైన సంగతిని గురించి దేశంలోని వివిధవర్గాలవారూ తమ తమ అభిప్రాయాలు వెల్లడించారు. నేనూ, నా సహచరులూ మాత్రం కావలసినే మౌనం వహించాము. అందువల్ల లాభమేమీ ఉండదని మాకు తోచింది నా ఉద్దేశ్యమేమిటంటే? ఈ సంప్రతింపులూ, ఈ చర్చలూ, ఈ ఘటికమూకూడా భగవంతుని యిష్టానుసారంగానే జరిగాయనీ, వారి సంకల్పాన్ని మనం ప్రశ్నించలేమనీ, వారి దయవల్ల ఈ కీడులాంటిదికూడా మేలు కావచ్చునని నిజమయిన ముస్లిములందరూ ఊరడిల్లి వూరుకోవాలి.

సిగ్గులచేటు

జిన్నాగారు ముస్లిములకు ప్రతినిధి కానీ, కాజాలరనీ నేను ఘోషిస్తూ వున్నందుకు పరిగ్గానే దానికి తోడు ఒక తలవంపుల పనికూడా నాకు తటస్థపడింది. ఈమధ్య ఒక ఇంగ్లీషు దినపత్రికలో ఎవరి చేతుల్లోనో నాకగపడింది. దాని ముఖపత్రం చూడగానే నాకు బలే సిగ్గు వేసింది మళ్ళీ తలయెత్తి దానివంక చూడశక్తిపోయాను. అందులో రెండు ఫోటోలు అచ్చయినాయి. ఒకటి: హిందూ సంస్కృతి, లేదా భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తున్న గాంధీమహాత్ముని ది. ఇంకొకటి: నీటయిన యూరపియను దుస్తులు వేసుకొని, గడ్డం నున్నగా గీచుకొని మిలమిలలాడే ముఖంతో, బహిరంగంగా చేతిలో సిగరెట్టు పెట్టుకొని హుషారుగా పొగతాగుతూవున్న జిన్నా హాబుది. ఆ రెండూ ఆకస్మికంగా అప్పటికప్పుడు తీసిన ఛాయాచిత్రాలే. ఇంతకన్నా ఘోరమేముటుంది? పరమ పవిత్రమైన రంజాను రోజులలో పొగతాగేముసి అదేటి ముస్లిము? ఉపవాస వ్రతాలతో గడపవలసిన ఈ నెలను ముస్లిమేతరులు కూడా పరమ పవిత్రంగా గణిస్తారే! ఇంకా విచిత్రమేమిటంటే? అదే పుటలోనే ఇంకొక చోట ముస్లిం జాతికి 'ఆయనగా రిచ్చిన 'ఈద్' సందేశం ప్రకటింపబడింది. ఇంతటి 'సదాచారం' సంపన్నుడా జాతికి ధర్మోపదేశం చేయడం? దైవవిశ్వాసం గలవారమని చెప్పుకొనే ఓ అయ్యలారా, మీరు ఆచరణలో పెట్టని సంగతులనుగురించి ఎందుకు వృథాగా మాట్లాడుతారు? ఆచరణలో పెట్టని అంశాలను గురించి గట్టిమాటలు పలుకడం భగవంతుని దృష్టిలో పరమ పాతకం సుమా! అన్న ఖురాను బుస్కను ఇదేనా శిరసావహించడం? ఆచరణలూ, బోధనలకూ ఇంతటి వైపరీత్యం ముస్లిం చరిత్రలో ఎక్కడా ఇంతవరకూ కనివిని యెరుగము.

ఆశ్చర్య మేమున్నది?

అటువంటి మహనీయుడు - భారత స్వాతంత్ర్యోద్యమానికి ఆదరువలెనే, అంతకన్నా ఘనంగాకూడా తానూ అటువంటి పోతున్నటు అస్పష్టంగా చెప్పుకొన్న పెద్దరుషి ఇప్పుడీ రీతిగా తన చేతల మూలంగా ప్రస్తుత విషమ పరిస్థితులను మార్చే వుద్దేశ్యం తన కేమాత్రమూ లేదని రూజువుచేసుకొన్నాడంటే, అందులో ఆశ్చర్యపడవలసిం దేమున్నది? ఆయనకు ఒకనాడు చెప్పినమాట ఇంకొకనాటికి లేదే? మొన్నటిరోజు సంభాషణలు ముగిసిన తర్వాత ఆయన ఏమన్నాడు? తానొక పరిష్కారం కనుగొనకపోతే తన వివేకహీనత్వాన్నే బయటపెట్టుకొనేవాడయ్యేటట్టు నోరంగా ఆయన చెప్పుకోలేదా? ఆ మాట పట్టి 19 వ నాటికి ఏమయిపోయిందో? కంగళసిపోయింది.

జిన్నాకు అసలు పాకిస్తాన్ పట్టుదల లేనేలేదు

'న్యూ స్టేట్స్‌మన్ అండ్ నేషన్' వ్యాఖ్య

లండన్, అక్టోబరు 5: "గాంధీ - జిన్నా సంప్రతింపులు భగ్నం కావడం కాంగ్రెసు - లీగులమధ్య త్వరలో పరిష్కార మేర్పడకచ్చునని కొంటూ వచ్చిన ఆశను తొడిమతో సహా తుంచివేసింది." అంటూ ప్రారంభించి, 'న్యూస్టేట్స్‌మన్ అండ్ నేషన్' పత్రిక ఇంకా ఇలా వ్యాఖ్యానించింది: "జిన్నాగారికి పాకిస్తాన్ కావలెననే కోరికగాని, అది సాధ్యపడుతుందనే నమ్మకంగాని అసలు ఉన్నవా అని మాకిప్పుడే కాదు, యెన్నాళ్లనుండో సంశయమే. ఈమధ్య కొన్ని సంవత్సరాలుగా ఆయన సాధించగలిగిందల్లా ఒక్కటే కనిపిస్తున్నది. అది హిందువులకూ, ముస్లిములకూ మధ్య యెడాన్ని మరింత పెద్దదిచేయడమే. ఇంతకంటె నిర్మాణాత్మకమైన ప్రయోజనం గాని, కోరికగాని ఆయనకున్నట్టు మాకేమీ నిదర్శనం కనబడడంలేదు

పాపం, గాంధీగారు న్యాయమైనవరతులమీద పాకిస్తాన్ ఇవ్వడానికికూడా సిద్ధపడి, తమ న్యాయబుద్ధి చూపించారు. ముస్లిం ప్రాంతాలయినవారే, వాటిప్రజల ఇష్టాలకు వ్యతిరేకంగా ఒక అఖిలభారత సమాఖ్యగా ఏర్పడడానికి వీలులేదు. నిజమే ఈ సంప్రతింపుల వైఫల్యం కాంగ్రెసు - లీగు పరిష్కారం కోరుతున్న భారతీయ నాయకులను ఇంతకంటే నిర్మాణకార్యాల్లోకి దింపగలిగితే, ఈ భంగపాటుకు అంతగా విచారింపవలసిన పనివుండదు భారత దేశంయొక్క రాజకీయ, ఆర్థిక ఏకత్వాన్ని పగలగొట్టవలసున్నదే, అది బ్రిటిషువారు దానికి ప్రసాదించిన మహోన్నత లాభాన్ని చేతులారా తోసి పారవేసుకోవడమే అవుతుంది"

సింహళమునందలి భారతీయుల ప్రతిపత్తి

రాయబారములు జరుపనున్న ఇండియా ప్రభుత్వ సంసిద్ధత

కొలంబో, అక్టోబరు 5: సింహళమునందలి ఇండియా ప్రభుత్వ ప్రతినిధి శ్రీ ఎమ్ ఎస్. అనేగారు నిన్న గవర్నరు నివాసమగు క్వీన్స్ హౌసుకువెళ్లి, సింహళము నందలి భారతీయుల ప్రతిపత్తి విషయమై సింహళ ప్రభుత్వముతో రాయబారములు జరుపయిష్టపడుచున్నట్లు ఇండియా ప్రభుత్వమువారిగుండి వచ్చిన ఒక సందేశమును గవర్నరుగారికి సమర్పించిరి.

గతజలసేతుబంధన మెందుకు?

పాలేమో ఒలికిపొయ్యాయి తీరా ఒలికిపోయిన పిమ్మట 'అయ్యో ఒలికిపొయ్యాయే' అని ఏడ్చుతూకూర్చుంటే లాభమేముంది? అయిందేదో అయిపోయింది ఇప్పటికయినా భారతీయముస్లిం లందరూ మేలుకొని, వాళ్లమీదా వీళ్లమీదా ఆధారపడకుండా తమంతట తామే పరస్పరం యోచనలు చేసుకొని, భవిష్యత్కార్యవిధానం నిర్ణయించుకొని, తద్వారా తమకు కలిగిన లోటుపాట్లను తీర్చుకోవడమే కాకుండా మొట్టమొదటి మహాయుద్ధ నిరాకరణోద్యమంలో తాము నెలకొల్పుకొన్న ఆ గౌరవాన్నీ, ఆ పరపతినీ మళ్లీ సంపాదించుకోవడం కూడా విధియై యున్నది.

నా సన్నాహాలు

ముందుగానే జరిపితే దాని కార్యయత్నాలు గాంధీ-జిన్నా సమావేశానికీ, వ్యవహార పరిష్కారానికీ ఎక్కడ అడ్డు తగులుతాయో అనే ఉద్దేశ్యంతో మనము వాయిదా వేసుకొన్న సంయుక్త మహాసభల హాజరు కావలసియున్న వివిధ ముస్లిం రాజకీయపక్షాల అధ్యక్షులకూ యథావిధి ఆహ్వానాలు పంపేముందుగా ఈ నెలాఖరులోనే మనమంతా కలసి ఢిల్లీలో ఒక పూర్వరంగ సభ జరిపి వంచిపెడ్డా ఆలోచించుకొందామని నేను కొంతమంది మిత్రులకు ఉత్తరాలు వ్రాస్తున్నాను.

ఆ సంయుక్త ముస్లిం మహాసభ జరిగిన పిమ్మట ఒక అఖిలభారత అఖిలపక్ష మహాసభ జరుపుదామని వుద్దేశ్యము. జపి, అందరమూ కలిసి, ఒక్క సమష్టిభారతదేశానికే కాక ముస్లిములకూ, ఇతరమైనా రిటేలకూ, భారత సంస్థానాలకూ కూడా శ్రేయస్కరమైన పద్ధతిలో ఒక పరిష్కారం చేసుకోవలెనని సంకల్పము.

సోదరులకు విజ్ఞప్తి

ముస్లిం మజ్లీలు ముఖ్యంగా భారతీయ ఐక్యతనిస్తో కోరుతున్నారు. కాబట్టి జిన్నాగారు సాధించలేనిది కూడా వారు సాధించగలరని నాకు విశ్వాసం. జిన్నాగారి ప్రయత్న వైఫల్యంతో దేశానికి, ముఖ్యంగా ముస్లిం జాతిభవిష్యత్తుకు ఎంతటి తీవ్రతలు ఏర్పడుతున్నదో గ్రహింపమని సోదరులు, నందరినీ కోరుతున్నాను. ఎంతకాలమని మన మీ దాస్యబంధంలో వుండడం? భారతీయులూ, ముఖ్యంగా ముస్లిములూ ఈ దాస్యబంధనికై సిద్ధపడ మొదలిడవలసిన సమయ మాసన్నమయింది.

ఆంధ్రదేశంలో గాంధిజయంతి

మద్దికెర గ్రామస్థులు జయంతి జరిపినవిధం

2 వ తేదీన, ఈ గ్రామంలోని పురప్రముఖులు, శ్రీ నగరేశ్వరాలయమునకు విచ్చేసినారు.

ఆంధ్రపత్రికలో ప్రకటించిన "బాపూజీ" మూర్తి, పూజావిగ్రహమై వెలసినది. శిద్ధరుమాల ఆ మూర్తిని అలంకరించింది. భగవత్ప్రార్థనతోనూ, జాతీయ గీతములతోను, సభ ప్రారంభింపబడింది శ్రీయుత వై. లక్ష్మీనరసయ్యగారు (గాంధీగారులు) గాంధీజీని గురించి సభికులకు, చిన్నగా ఉపన్యసించారు. ఆంధ్రపత్రికలో ప్రకటింపబడిన వ్యాసములలోని, శ్రీ దేశోద్ధారకుని వ్యాసమును చదివి, వాని తాత్పర్యమును సభికులకు వివరించారు.

ఆంధ్రదేశంలోని ఈ క్రింది గ్రామాలలో అక్టోబరు 2 వ తేదిన గాంధి జయంతి సందర్భమున సభలు జరిపినట్లు మా విలేఖరులు వ్రాయుచున్నారు:—

రాజంపేటలో శ్రీ బొగ్గరపు వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను, నేమికల్లులో శ్రీ వీరభద్రారెడ్డిగారి అధ్యక్షతనను, కైకలూరులో ఉప్పులూరి ముత్తంరాజుగారి అధ్యక్షతను, విజయనగరంలో కళాశాల విద్యార్థులు, చేబ్రోలులో శ్రీ పాటిబండ్ల కోదండరామయ్యగారి భవనంలోను, కల్యాణదుర్గంలో జి. చలమప్పగారి అధ్యక్షతను, అనంతపురంలో శ్రీ మూలానారాయణస్వామిగారి అధ్యక్షతను, కర్నూలులో పి కోటయ్యగారి అధ్యక్షతను, ఆదానిలో కె. యల్. యన్. సోమయాజులుగారి అధ్యక్షతనను, తిరుత్తనిలో డి. మురత్నం నాయుడుగారి అధ్యక్షతనను, ఒల్లాలో శ్రీ బి వెంకోబరావుగారి అధ్యక్షతనను గాంధి జయంతి సభలు ఉత్సవములు జరిగినవి.

పెనుగొండలో అరెస్టులు

పెనుగొండలో గాంధిజయంతి సందర్భమున ఈ నెల 2 వ తేదీ అంగళ్ళు మూసివేయమని పోలీసు సబ్ ఇన్స్పెక్టరుగారు ముప్పుగు అంగడి యజమానులను అరెస్టు చేసి వారి అంగళ్లను తెరపించిరి. వీరిపై డిఫెన్సుచట్టం క్రింద నరసాపురం జాయింటు మాజిస్ట్రేటుగారి దగ్గర కేసు దాఖలు చేయబడినది.

పిఠాపురం సబ్ మాజిస్ట్రేటుగారు 144 వ సెక్షను క్రింద గాంధి సభలను ఊరేగింపులను 7 రోజులవరకు గొల్లప్రోలులో నిషేధించిరి. చల్లపల్లిలో కూడ సభలు నిషేధింపబడెను.

రాజమహేంద్రవరములోని గూడూరులోనుకూడ స్థానికమాజిస్ట్రేటులు ఊరేగింపులను సభలనుసేధిస్తు ఉత్తరువుల నిచ్చినట్లు మా విలేఖరులు వ్రాయుచున్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయము

ఆంధ్రవిశ్వవిద్యాలయం 18 వ పట్టప్రదానోత్సవం నవంబరు 18 వ తేదీన గుంటూరు ఆంధ్ర ట్రైనింగు కాలేజిలో జరుగును.

తిరుపూరు జిల్లాలో పలమనేరు తాలూకాయందు కెంచనబెల్లా పంచాయతీబోర్డు అధ్యక్షుని, నెల్లూరుజిల్లాలో రాపూరు తాలూకాయందు మేటూరు పంచాయతీబోర్డు అధ్యక్షుని ప్రభుత్వంవారు తొలగించిరి.

చిన్నరాష్ట్రమునందు బియ్యం రేషనింగల చోట్ల, బియ్యంపిండిమీదకూడా రేషను వస్తువుగా అక్టోబరు 8 నుండి పరిగణింపబడునట్లు ప్రభుత్వంవారు ప్రకటించిరి.

స్వీసు రేజర్ బ్లేడులు 10 గల పాకెటు కంట్రోలు ధర రూ 0-9-0 గ ప్రభుత్వంవారు ప్రకటించిరి. దుకాణదారులు ధరలు ప్రదర్శింపవలెను.

జెంచిమేజస్ట్రీటులు

రావుల హరిప్రసాదరావుగారు చీరాలయందు జెంచిమేజస్ట్రీటుగ నియమింపబడిరి.

స్థానికపంచాయతీబోర్డు

గుంటూరు జిల్లాలో తాడికొండ గ్రామమునందు పంచాయతీబోర్డు 16. గురు సభ్యులతో నియమింపబడవలెనని ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

వి. ఆర్. చిత్రగారు

వి. ఆర్. చిత్రగారు, వేలూరు జెయిలులో డిటెన్యూగా నున్నవారు పైల్స్ జబ్బు చికిత్సకై మదరాసు జనరలు ఆస్పత్రికి రప్పించబడిరి.

జాయింటుస్టాకు బ్యాంకుల సభ

ఈ నెల 8 వ తేదిన ఇండియను బాంకి భవనంలో జరుగనున్న చెన్నరాష్ట్రి జాయింటు స్టాకు బ్యాంకుల సభను గౌ॥ ఎం. సి. సి. చిదంబరం చెట్టిగారు ప్రారంభించెదరు.

అక్షరాజ్యముల దొంగసొత్తు

తటస్థరాజ్యములకు మిత్రుల విన్నపము

వాషింగుటను, అక్టోబరు 4: అక్షరాజ్యములు ఇతరదేశములలో కొల్లగొట్టిన సొత్తును తటస్థదేశములలో దాచుకొనిన, ఆ సొత్తు తిరిగి వారికి చెందకుండా ఉండునట్లు చూడవలసినదని, ఆ తటస్థదేశములను అమెరికా బ్రిటిష్ ప్రభుత్వములు కోరినవి. అపజయముదాపునకువచ్చినకొద్దీ శత్రువుకు ఈ సొత్తు విషయమై గ్రద్ధ ఎక్కువవుచున్నది. దీనిద్వారా విదేశములలో ఆర్థిక పరపతిని స్థిరముచేసికొని, తిరిగి యుద్ధానికి ఆక్రమణకు తయారవుటకు యోచిస్తున్నారు అని స్టేటుడిపార్టుమెంటు అధికారి తెలిపెను. ఈ విషయములో ఆజ్ఞైనా పైనే ఎక్కువ అనుమానమున్నప్పటికీ వారికింతవరకు అమెరికా ప్రభుత్వముకాని, బ్రిటిషుప్రభుత్వంకాని తమఅభిప్రాయము తెలియజేయలేదు. ఈ సొత్తు ఎక్కడున్నదీ తెలిసికొని, శత్రువు అది పొందకుండా చూడటానికి తటస్థుల సహకారమవసరము. దాచుకున్నసొత్తు తెలియకుండా ఉండగలందులకు గాను వారి వారి పేరులలో పెట్టి దాస్తున్నారు. ఆక్రమిత దేశములలో కొల్లగొట్టిన సొమ్మును అక్కడున్న నామమాత్ర ప్రభుత్వములను బలవంతపెట్టి న్యాయసమ్మతముగా ఉండునట్లు కనబడుటకు గాను, వారిచేతనే తమపేట మార్పించుకొనుచున్నారని ఈ అధికారి తెలిపెను.

మదరాసు రేడియో

అక్టోబరు 7 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 టి. కుప్పురావు (క్లారియనెట్) మ॥ 1-40; 2-30 రికార్డులు. 3-0 బి. సీతా. సా॥ 5-30 రా॥ 10-0 రామ్నాడ్ ఎ. కృష్ణన్. 6.40 నాటకగీతములు. 7.10 సి. యన్. రాజలక్ష్మి. 7-45 టి. ఆర్. మహాలింగం(మురళి)

మదరాసు 2. (60.98 మీటర్లు.) ఉ॥ 7-40 మ॥ 2-5 తెలుగులో వార్తలు. 7-0 సి. యన్. రాజలక్ష్మి. 7-10 గ్రామియులకై తెలుగులో ప్రసారం.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

టీ సప్లయికి టెండరు

1. ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రయిన్ షాపులకు 1944 సంవత్సరం, డిశంబరు 1945 జనవరి మూడునెలలవరకు టీ సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు పంపగోరెదము.

2. కావలసిన మొత్తము ఇంచుమించు 42,000 ల పౌన్లు, సదరు మొత్తము పైమూడు మాసములమీద మాసము 1-కి 14,000 పౌన్లకంటున డెలివరీ చేయవలెను.

3 రెండుపౌన్సులప్యాకెట్లలోనే సప్లయి చేయవలెను.

4. ధర మూడునెలలకు వర్తించునట్లు నికరముగ పౌను 1-కి ఇంత అని తెల్పవలెను డెలివరీలు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే ఏర్పేటనుకైనను ఉచితముగ చేయవలెను.

5. సప్లయి చేయబడు టీ నాణ్యమును తెలుపుటకు 2 పౌన్సులకు తక్కువకాకుండ మొత్తము టీ మచ్చుకు ప్రతి టెండరుతోను పంపవలెను. టెండర్లు ది 20-10-44 న పగలు 11 గంటలకు మూయబడును.

6. ధరావతుక్రింద రు 250 లు మద్రాసు, పార్కుటౌన్‌లో ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పేమాస్టర్ అండ్ క్యాషియర్‌వద్ద చెల్లించి వారి ఆఫీసురసీదును ప్రతి టెండరుతోను జతపరచి పంపవలెను.

7. గెలుపొందిన టెండరువారు కంట్రాక్టును సక్రమముగా నిర్వహించుటకుగాను రు 1000 ల సెక్యూరిటీ డిపాజిటు చెల్లించవలెను. దీనిపై వడ్డీలేదు.

8 తక్కువ టెండరుగాని మరి ఏ ఇతర టెండరునుగాని అంగీకరింపవలసిన బాధ్యతి దినువ రంతకముచేసినవారికి లేదు. మరియు, అవసరమైనచో కంట్రాక్టు కొంతభాగమునకే ఇచ్చుటకు వారు హక్కు కలిగియున్నారు

Park Town, Madras 4-10-44 } Food Controller, M. & S. M. Railway.

స్టీమర్ మార్కు తేయాకు కాఫీ

రుచియందును వాసనయందును శ్రేష్ఠమయినది.

అన్నిచోట్ల దొరకును.

INDIAN TEA & COFFEE CO., 52, BUNDER STREET, MADRAS. G. P. S

"లివర్‌టెన్"

పిల్లల కడుపులో బట్టవ్రాయక

కావలెను

ఇద్దరు ఓవరుశీర్ల ఉద్యోగమునకు రు 60-5/2-90 స్కేలువారీ, 20-10-44 వరకు దరఖాస్తులు తీసికొనబడును.

మునిసిపల్ ట్రెజరీలో రు 8/-లు చెల్లించిన దరఖాస్తు ఫారము సప్లయిచేయబడును.

సరిరింపబడిన 21-9-32 తేదీ నెం. 8759 ఎల్. ఏ., జి. ఓ ప్రకారము యోగ్యతలు కలిగివుండవలెను.

కమీషనరు,

మచిలీపట్నం మునిసిపాలిటి.

నోటీసులు

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో

E. A. No. 12 of 1944

E. P No. 512 of 1943

S. C. No. 515 of 1931

(శోలింగరు డి॥ ము॥ కోర్టు)

పిటిషనరు:—చోలరాజు, నారాయణరాజు.

రెస్పాండెంటు:-గొల్లమంగలు నరసింహశెట్టి కుమారుడు మురుగేశశెట్టి.

రెస్పాండెంటుకు నోటీసు

పై నెంబరులో రెస్పాండెంటు యొక్క స్థిరాస్తులను జప్తీచేయుటకు, విక్రయించుటకున్ను, ఆర్డరు యిప్పించవలెనని కోరుచు పిటిషనరు మరువు దాఖలీ చేసినందున సా॥ మరువు 12-10-44 తేదీకి వాయిదా వేయబడియున్నది. ఆ దినము రెస్పాండెంటు హాజరు కానియెడల పరోక్షములో తీర్మానించబడునని తెలుపనుకనేది.

పి. వెంకట సుబ్రమణ్యం నాయుడు, పిటిషనరు వకీలు.

తెనాలి సబుకోర్టులో

O. S. 40/44.

వాది:—వాశిరెడ్డి వెంకటప్పయ్య సా॥ చిన పాలెం.

and

ప్రతివాదులు:—1. వాశిరెడ్డి వీరయ్య 2. యీ శివరామకృష్ణయ్య, 3. యీ శివరామప్రసాద్ సాక్షి దుగ్గిరాల వగయిరాలు.

వాదితరపున దాఖలుచేసిన మెమో.

ఈ నెంబరు దావాలో వాదిపేర 14-5-41 న 1-వ ప్రతివాది వ్రాయించియిచ్చిన కాంట్రాక్టు రద్దుకుబట్టి పై నెంబరున వగయిరాపరిహారములతో యీ నెంబరున దావా దాఖలుచాయగా 3-వ ప్రతివాదికి నోటీసులు నిమిత్తం వాయిదా 2-11-44 తేది అయివున్నది గనుక ఏవైనా ఆక్షేపణ లున్నయెడల పైకోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలెను.

తెనాలి 4-10-44 } గుంటూరు రాజేశ్వరరావు బి ఏ, బి.ఎల్., వాది వకీలు.



ఆంధ్ర, దక్షిణమందలాలకు యేజంట్లు:

తే. వి. నారాయణరావు బ్రదర్సు, బెజవాడ.

కొత్తరకాలు! కొత్త పోకడ!!

సకరను బంగారు — కావలసినవ్వుడు పొట్టు చేసుకోవచ్చును.

ఉంగరములు



ఇవి బంగారు గిల్టువేసినవి కాక్షు. లోపల లోహపు కడ్డీమీద బంగారు రేకు తొడగబడి యుండి. కొద్ది ఖరీదుకి ఎక్కువ గౌరవము.

మా కాలేదాయలందరు మా టి.పి. యన్. గోల్డెన్ మెటల్ నగలు కొన్ని సంవత్సరాలయిన తరువాత వన్నె తప్పకున్నవీ, అట్లు లేకుండా చేయవలసిన దని వ్రాసిన లేఖలకు మేము ఈ బీరకా